29.11.56

GOLKONDA PATHIKA
Hyderabad :: Dn.

సంపుటి 9 ... సంచిక 268
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... గురువారం
29 — 11 — 1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 Reg H 45.

గోలకొండపత్రిక

100178

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

62వ కాంగ్రెస్ మహాసభ ప్రాధాన్యం

ఇందోర్, నవం 28: ఇందోర్‌లో జరిగే 62వ కాంగ్రెస్‌మహాసభ కార్యక్రమం 1957 జనవరి 2న ప్రారంభమౌతుంది. రాబోయే వర్కింగ్ కమిటీ సమావేశం; 4, 5 తేదీల్లో విషయ నిర్ణయసభ, 6, 7 తేదీల్లో బహిరంగసభ జరుగుతాయి. వచ్చే ఐదేళ్ళ కార్యక్రమాన్ని స్థిరీకరించడం, ఎన్నికల మ్యానిఫెస్టో ఆమోదించడం జరుగుతాయి. 1957 విప్లవ సంవత్సరమౌతుందన్న దృష్ట్యా, జనరల్ ఎన్నికల్లో, ద్వితీయ ప్రణాళికల దృష్ట్యా యీ మహాసభ అధిక ప్రాధాన్యం కలదని కార్యదర్శి శ్రీకృష్ణారాయణ తెలిపారు.

పొదుపుగా వాడి అభివృద్ధి పనులకు పెట్టుబడి చూపడమే దేశభక్తి

టికెట్ నాయకుడు దలైలామాకు ఢిల్లీలో ఘనస్వాగతం యివ్వబడింది. 25 వ తేదీన పాలం విమానాశ్రయంలో ప్రధానినెహ్రూ, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఆయన నాహ్వానించారు. చిత్రంలో ఎడమనుండి కుడికి: బర్మా మాజీ ప్రధాని ఉను, ప్రధానినెహ్రూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, దలైలామా, సిక్కింలోని భారత రాజకీయాధికారి అప్పాదొరై.

చౌఎన్‌లైకి ఢిల్లీలో హార్దిక స్వాగతం

వంచశీల ప్రాతిపదికగా ఉభయదేశాల సుదృఢ స్నేహాన్ని గూర్చి ప్రస్తావన

న్యూఢిల్లీ, నవం 25

చైనా ప్రధాని చౌ-ఎన్-లై 14 దినాల సుహృద్భావ పర్యటనపై యీ సాయింత్రం న్యూఢిల్లీ చేరిన సందర్భంగా విమానాశ్రయంలో అశేష ప్రజానీకం, ప్రధాని నెహ్రూ, తదితర అధికారులు, ప్రముఖులు ఘనస్వాగతమిచ్చారు.

అలీగడ్‌నుండి ఒక బి-ఎ-ఎఫ్-విమానం పైలటింగ్ జరుగగా కాంబోడియాకు ప్రత్యేకంగా తయారుచేసిన సైక్లోస్టైల్ విమానంలో చౌఎన్‌లై యీ సాయింత్రం 5 గంటలకు కలకత్తా మీదుగా పాలం విమానాశ్రయంచేరారు. ముదురు నీలంనూటు ధరించి చౌఎన్‌లై ఉభయదేశాల పతాకాలతో వచ్చిన విమానంనుండి దిగుతుండగా ప్రధానినెహ్రూ ఎదురెళ్ళి లోనికి వచ్చారు. జయధ్వానాలు మిన్నంటాయి. "వంచశీల జిందాబాద్" అను బానర్లు అలంకరించబడ్డాయి.

ఉభయదేశాల జాతీయ గీతాలను ఆలపిస్తూండగా చౌఎన్‌లై సైనిక గౌరవ వందనాన్ని స్వీకరించారు.

పరిచయాల అనంతరం విమానాశ్రయంలో తన ప్రసంగ ప్రసంగం కావిస్తూ చైనా ప్రధాని చౌఎన్‌లై ఉభయదేశాల నాయకుల సాన్నిహిత్యం ద్వారా ప్రపంచశాంతికి ఆసియా సంయుక్త కృషి జరిగే అవకాశం ఉందనీ చైనా భారతదేశాల మధ్య సహకారం అభివృద్ధి చెందాలనీ ఆశించారు.

మళ్ళీ భారత ప్రభుత్వాహ్వానంపై తను ఇండియాకు రాగలిగినందుకు హర్షం వెల్లడిస్తూ చౌఎన్‌లై చైనా ప్రజల హార్దికాభివందనలందజేశారు. రెండున్నరేళ్ళ క్రితం తన పర్యటన అనంతరం ఉభయదేశాలమధ్యవంచశీల ప్రాతిపదికపై స్నేహబంధం సుదృఢమైనదనీ ఉభయదేశాల ప్రజలూ ఇన్నాళ్ళు నిర్మాణ కార్యక్రమాలలోనే నిమగ్నులయి ఉన్నారనీ ఆయన పేర్కొన్నారు. మీజాతి నిర్మాణ కార్యక్రమాల విజయాలను గమనించి నేర్చుకోడానికి నేనువచ్చానని చౌ అన్నారు.

ప్రసంగంలోను, ఆసియా భూభాగంలోను శాంతి కలకాలం మనుగాక అన్న నినాదంతో ఆయన ప్రసంగం ముగించారు.

చౌఎన్‌లై నేడు ప్రత్యేకంగావచ్చి పత్రికా విలేఖరులతో కరచాలనం చేశారు. ఒక విలేఖరి ఈజిప్టుపై మీ అభిప్రాయమేమిటని ప్రశ్నించగా తను పత్రికా విలేఖరులగోష్ఠి ఏర్పాటు చేస్తానని అయినా యీవిషయాలలో భారత దృక్పథమే మా దృక్పథమనీ ఈజిప్టునుండి దురాక్రమణదారులంత త్వరలో వైదొలగితే అంత మంచిదనీ చౌఎన్‌లై అన్నారు.

హిందీలో ప్రధానినెహ్రూ ఇచ్చిన క్లుప్తమైన స్వాగతోపన్యాసం చైనా భాషలోనికి పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయోద్యోగి శ్రీ పరంజపే అనువాదంచేశారు. చౌఎన్‌లై జవాబును రాయబార కార్యాలయోద్యోగి ఒకరు హిందీలోకి తర్జుమాచేశారు.

పిమ్మట 'చౌఎన్‌లై జిందాబాద్' నినాదాలమధ్య చైనాప్రధాని ప్రజలకు కృతజ్ఞతాంజలి సమర్పిస్తూ రాష్ట్రభవన్‌కు చేరుకున్నారు.

నెహ్రూ- చౌ చర్చలు

ఈ రాత్రి ప్రధాని నెహ్రూతో విందు గుడిచిన అనంతరం చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితిపై భారత ప్రధానితో కొంతసేపు చర్చలు జరిపారు-

10 వేల విలువైన నెపోలియన్ నాటి పళ్ళెరం

నగరంలో ఒక అనుమానితుని వద్ద పోలీసులకు స్వాధీనం

హైద్రాబాద్, నవం 28

నేడు నగరపోలీసులు సుప్రసిద్ధ చారిత్రక పురుషుడు నెపోలియన్ బోనాపార్టు వాడుకొను పళ్ళెరమును అను మానంపై అరెస్టుచేసిన షర్ఫుద్దీన్ అనువ్యక్తివద్ద స్వాధీనపరుచుకున్నారు. నెపోలియన్ బోనాపార్టు భోజనశాలలకై వాడే అరుస్టేట్లలో ఇది ఒకటిట. అప్పటి జంట పళ్ళెరాల్లో యిదొకటి కాగా దాండోలి ప్రస్తుతం పేరిస్ మ్యూజియంలో ఉన్నది. షర్ఫుద్దీన్‌వద్ద లభ్యమైన స్టేటుపై సుప్రసిద్ధ కళాఖండమును ప్రతిబింబించు చారిత్రక వాటర్‌లూ యుద్ధ చిత్రం మాస్కో విజేతగా నెపోలియన్ అగమన చిత్రం జోజెఫైన్ రాణీ పట్టాభిషేక మహోత్సవ ప్రతిభ చిత్రించబడి ఉన్నదని తెలుస్తున్నది. షర్ఫుద్దీన్‌వద్ద లభ్యమైన పళ్ళెం అప్పగురుల్ ముల్క్ అను పాయిగా ఉన్నతకుటుంబీకునివద్దగల అరు పళ్ళెరాల్లో ఒకటేనని జానవిలువ రు॥ 10,000 అని అంచనా వేయబడుతున్నది.

ప్రీవీ పర్సులకు ఏటా 5 న్నర కోట్లు

మాజీ సంస్థానాధిపతులకు చెల్లింపు

న్యూఢిల్లీ, నవం 28

మాజీ సంస్థానాధిపతులకు ప్రతియేటా ప్రీవీపర్సుల క్రింద 5 న్నర కోట్లు చెల్లించబడుతున్నట్లు యీవేళ రాజ్యసభలో డిప్యూటీ హోంమంత్రి శ్రీ దాతార్ తెలిపారు.

రాష్ట్రాల పునర్నిర్మాణంవల్ల యీ ప్రీవీపర్సుల చెల్లింపు ఏమీ నిలుపబడదని కేంద్రం స్వచ్ఛందంగా యీ ప్రీవీపర్సుల మొత్తాలనుతగ్గించుకోవలసిందిగా విజ్ఞప్తి చేసిందిగాని యిప్పటివరకూ ఎవరూ అంగీకారం తెలపలేదనీ జాతీయత్వ తత్పరతవల్ల సౌరాష్ట్ర, మధ్యభారత్ సంస్థానాధిపతులకు మాత్రం గత మూడేళ్ళలో కొంత మొత్తం తగ్గిందనీ శ్రీదాతార్ తెలిపారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్,	నవం, 28
పారంభం	34.03
ముగింపు	34.03

లిప్‌స్టిక్ ఉంటేనే ఉద్యోగం!

అమెరికా మహిళల పరిస్థితి

వాషింగ్టన్, నవం 28

'మగవాళ్ళకు రేజర్ బ్లేడ్ ఎంత ముఖ్యమో ఆడవాళ్ళకు లిప్‌స్టిక్ అంత ముఖ్యం తను ఉద్యోగాలు నిలుపద్రోక్కుకోవాలన్నా, కొత్త ఉద్యోగాలు చూసుకోవాలన్నా 21 మిలియన్ అమెరికన్ మహిళా కార్మికులకు లిప్‌స్టిక్ ఒక ప్రధాన సాధనం. అందుకనే లిప్‌స్టిక్, కాస్మెటిక్స్ భోగ్యవస్తువుల జాబితానుండి తీసివేశారు."

సౌందర్య పోషణకు అనువయ్యే వస్తువులపై భోగవస్తువుల పన్ను విధించరాదని అమెరికా ప్రతినిధి ఉప సంఘములందు కాస్మెటిక్స్ పరిశ్రమ ప్రతినిధులు మిసెస్ జెనెట్ మియర్స్ పై విధంగా వాదించింది.

తెలంగాణనుండి మరొక మంత్రి

ముఖ్య మంత్రితో రంగారెడ్డి గారి సంప్రదింపులు

హైద్రాబాద్, నవం 28

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో మరొక తెలంగాణ మంత్రిని చేర్చుకొనడం విషయమై ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని కలిసి రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు సంప్రదించినట్లు ఎం. ఎస్. ఎస్. విలేఖరి తెలుపుతున్నాడు.

సభా నాయకుడుగా శ్రీ సంజీవ రెడ్డి

హైద్రాబాదు, నవం 28

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డియే ఆంధ్రప్రదేశ్ శాసన సభా నాయకుడుగా వ్యవహరించవలెనని హైకోర్టు ప్రకటన ద్వారా ప్రభుత్వం నిశ్చయించింది.

ఆర్థిక మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారి ఉద్బోధ

ఆంధ్ర ప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రారంభోత్సవం

గనిపరిశ్రమలకు ప్రాధాన్యం చూపాలని మంత్రి శ్రీరాజు

హైద్రాబాదు, నవంబర్ 28

"మనకు మనం దేశ భక్తుల మనుకుంటూ కూర్చుంటే చాలదు. మనం నిలవవేసుకున్న ధనాన్ని నిర్మాణకార్యక్రమాలకు పెట్టుబడి ధనంగాయిచ్చి ప్రభుత్వం ఋణాల కోసం పోకుండా ఆదుకోవాలి" అని ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కళా వేంకట్రావుగారు యీ వేళ ఆంధ్ర ప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఉద్బోధించారు.

అందువల్ల ద్రవ్యోల్బణంలేకుండా అందరికీ ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యంగా ప్రజల పొదుపు నిలువల పట్ల ఎక్కువ శ్రద్ధచూపడం అందరి ప్రధాన ధర్మమని శ్రీ వెంకట్రావు గారన్నారు.

టోటలి టేరియన్ దేశాల్లో యిక ప్రభుత్వంపేర పెట్టబడులు పెట్టడంతప్పనిసరి వ్యవహారం. ప్రజాస్వామ్య ప్రభుత్వాలుఉన్న దేశాల్లో కూడా పన్నుల భారం ఎక్కువగానే ఉంటున్నది. మన దేశంలో సంవత్సరాలన్నీ అంతగా అభివృద్ధి చెందినవి కావని తెలిసియే పన్నుల భారం మితిమీరకుండా చూస్తున్నాం. అందువల్ల మనందరం దేశభక్తులు మనుకుంటూ కూర్చొనక సాధ్యమైనంతగా పొదుపుచేసి నిర్మాణ కార్యక్రమాలకు పెట్టుబడిగా యివ్వడం ధర్మం అని ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో వివరించారు.

ప్రభుత్వఋణాలకు విరాళాలిచ్చేవారు పూర్తిగా ఆఋణవ్యవధివరకూ ఆగకపోక లేనప్పుడు అనలు విరాళాలు యివ్వడమే మానవలసిందని ఆర్థికమంత్రి సలహాఇచ్చారు- ఋణాలకు ధనంకట్టడం వ్యవధిపూర్తుకాకమునుపే ఆ ఋణపత్రాలను మార్కెటులో అంచడంవల్ల ప్రభుత్వ అసలు ఖర్చు లెక్కలకే కొంత యిబ్బందికలగడం అటుంచి రాష్ట్రం ఆర్థికపరిస్థితి కూడా దెబ్బతినగలదని వెంకట్రావు గారన్నారు.

దేశంలో ఉత్పత్తిని అధికంచేయవలసిందిగా అడుగుతారు- అప్పుడే జీవనస్థాయి పెరుగగలదని శ్రీ వెంకట్రావుగారు తెలిపారు.

మనదేశంలో దేశభక్తికి నిదర్శనం మన మందరం పొదుపుగా ధనాన్ని వాడి మిగులు పొత్తాన్ని జాతీయ కార్యక్రమాలలోను ప్రభుత్వానికి పెట్టుబడిగా యివ్వడమేనని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కొత్త పన్నులకు అవకాశాలు చూపుతూ లోటుబడ్జెట్ భర్తీచేయబడగల అవకాశం ఉండగలదని తానాశిస్తున్నానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నేడు పరిశ్రమల మంత్రి శ్రీ వి-బి- రాజు ప్రారంభించారు- ఆర్థిక వ్యవహారాలను క్రమబద్ధంగా నిర్వహించాలంటే చాలా జాగ్రత్తలు అవసరమేనని అయినా ప్రగతివేగాన్ని అభివృద్ధి చెందించాలంటే ధైర్యముగా చర్యలు తీసుకోవడం కూడా అవసరమేనని శ్రీ రాజు అన్నారు.

ఫైనాన్స్ కార్పొరేషన్ ఒక్క బ్యాంకుగా వ్యవహరించడంమాత్రమే కాదు, పారిశ్రామిక వ్యవహారాలలో నిష్ణాతమైన నిపుణ వ్యవస్థగా కూడా పనిచేయాలి అని పరిశ్రమల మంత్రి సూచించారు- ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరాభివృద్ధి ఉండే పరిశ్రమలను గురించి వాటి అభివృద్ధిని గురించి సర్వే జరిపేందుకు పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు అభిప్రాయాన్నికూడా శ్రీ వి-బి-రాజు అభినందించారు- కార్పొరేషన్ నుండి సౌకర్యాలను పారిశ్రామికులు సరిగా పొందడం లేదంటే దానికి కారణం కార్పొరేషన్ వడ్డీరేటు అధికంగా ఉండడమేనని ఆయన అన్నారు.

ఇనుము, ముడిఇనుముగనులను అభివృద్ధికి ఆచ్చేందుకు కార్పొరేషన్ ఋణాలివ్వడం మంచిదని ఆయన సూచించారు. గని పరిశ్రమంతా కార్పొరేషన్ ప్రాధాన్యమివ్వాలంటూ ఆయన ఇనుముపల్ల భూమిలోపం కారణత్రయాంతర్గ గ్రామీణ కార్మికులకు ఉపాధులు లభిస్తాయని అన్నారు.

కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ చిక్కిన వెంకటరత్నం కార్పొరేషన్ కృషిని గురించి సవివరక పనుచ్చారు. ఆస్తి 150 లక్షలుదనీ అప్పులు యిప్పటికి 50 లక్షలు ఉన్నాయనీ ఆయన తెలిపారు.

హెచ్. ఎస్. సి. పరీక్షలు

హైద్రాబాద్, నవం 28

హైద్రాబాద్ సెకండరీ ఎజ్యుకేషన్ బోర్డువారు 1957 మార్చినెలలో జరిగే హెచ్.ఎస్.సి. పరీక్షలో ప్రయోజన పూర్వకమైన ప్రశ్నలు ప్రశ్నపత్రంలో పెట్టబడతలనే ప్రతిపాదన పరిస్తుతానికి వాయిదా వేయబడింది. కనుక ఆ పరీక్షలో ప్రశ్న పత్రములు యథాప్రకారమే ఉండగలవు.

హైదరాబాదుకు రాక



కవిరాజ్ పండిట్, దుర్గాదత్తశర్మ వైద్య 'వాచస్పతి' ప్రఖ్యాత నవరత్నకల్ప కనిపెట్టినవారు.

హైదరాబాద్ నందు ప్రతినెల 29 వ తేదీ

కాచీగూడా హోటల్ కింగ్‌కోఠిరోడ్డు, ఫోన్: 5591

సంప్రదించు వేళలు:

ఉ॥ 9 30 నుండి మ॥12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటలవరకు వారిని కలసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు సమావేశములో ప్రయాణము చేసెదరు.

'నవరత్న కల్ప' వాడండి రవలు, రత్నములు, ముత్యములు పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణివైరాగ్యమిగిలి విలువగల రాళ్ళు కలిసినవి.

అన్నివిధముల దీర్ఘవ్యాధుల సర్వూలనమునకు:

నరములు బలహీనత్వము, ఉన్మాదము, అతిమూత్రవ్యాధి, మతిమరుపు, నెత్తురు చెడిపోవుట. అజీర్ణ వ్యాధి, మొలలు, పోడకాళ్ళు, మెదడుసంబంధవ్యాధులకు అమోఘమైన ఔషధము. ఈ మందును ఉపయోగించండి.

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే మందు-

అన్నిరాష్ట్రాంతరాలకు అడ్రసులకు మరియు ఉచిత విలువేదరువు వ్రాయండి.

Navaratna Kalpa-Pharmacy
Jalandhar City India
Grams: Navaratna,

వరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజీ

ఏర్పాటుచేసేందుకు శ్రద్ధచూపాలని ప్రభుత్వానికి అభ్యర్థన

వరంగల్, నవం 28

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు చెందిన సాంకేతిక విద్యా విభాగపు దక్షిణప్రాంత కౌన్సిల్ సిఫారసుల ప్రకారం తెలంగాణ ప్రాంతానికొక ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికితెస్తూ యీవేళ వరంగల్ డి.సి.సి- అధ్యక్షులు ముప్పవరపు రైస్మిల్ అను శ్రీ హయగ్రీవాచారి ఇందుకుగాను వరంగల్‌లో పింగిళి సోదరులు విశాలంగా మెడికల్ కాలేజి నిమిత్తం యిచ్చిన 5 లక్షల విలువైన విశాల భవనాలను వినియోగించుకోవలసిందిగా సూచించారు.

ఉన్నత సాంకేతిక, టెక్నాలజికల్ విద్యల విషయంలో వరంగల్ నగరానికి ప్రాధాన్యము యివ్వబడగలదని మాజీ హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బి- రామకృష్ణరావుగారు కావించినవాగ్దానాన్నికూడా ఆయన పేర్కొన్నారు.

వరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజి స్థాపనకై యీ పాటికే ప్రభుత్వం వెడ్డకు రాయబారవర్గం వెళ్ళిందనీ ప్రభుత్వం యీ విషయంలో శ్రద్ధ తీసుకుంటుందని ఆశిస్తున్నానని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

హైద్రాబాద్‌లో అమెరికన్ సహయోగంతో వ్యావసాయిక వైద్యశాస్త్రాల స్థాపనాభిప్రాయాన్ని కూడా ఆయన ప్రస్తావించి యీకళాశాలనుకూడా వరంగల్‌లో ఏర్పాటు చేయవచ్చునని ఇక్కడి వ్యవసాయ ఫారంను ప్రయోగాలకై వినియోగించుకోవచ్చునని సూచించారు- సాంకేతిక విద్యావసరాల లోటుతీరాలంటే ముఖ్యంగా మెడికల్ కాలేజి తర్వాతి మూడు సాంకేతిక వ్యవస్థలు వరంగల్‌లో ఏర్పాటు చేయాలంటూ ఆయన యిందుకు ఆంధ్రదేశ్ ముఖ్యమంత్రి పానుభాతితో శ్రద్ధ చూపాలని కోరారు.

వంశధారానది ఒడ్డుకోత నిరోధ కృషి

హైద్రాబాదు, నవంబర్ 28

శ్రీకాకుళం తాలూకాలోని కళింగపట్నంవద్ద వంశధారానది ఒడ్డుకోతను నిరోధించేనిమిత్తం రక్షణ కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 15 వేలు మంజూరుచేసింది.

రైలుప్రమాదం మృతులు 150

అధికార ప్రకటన

ముద్రాసు, నవంబర్ 25

అరియాలూరు రైలుప్రమాదంలో మరణించిన వారిసంఖ్య నేడు 150 కి పెరిగినట్లు అధికార పూర్వకంగా ప్రకటించారు.

ప్రమాద స్థానాన్ని జాగు చేయడంలో యీప్రళయభూమిలోహరువు పోయి చివికి గుర్తుపట్టరాకుండా ఉన్న మరో నాల్గుళళాలు బయటపడ్డాయి.

తీవ్రంగా గాయపడినవారిలో 64 మంది ఇంకా చికిత్సపొందుతున్నారు. వీరిలో 8 మంది విషమస్థితి ప్రమాదకరంగా ఉన్నదట కూడా.

కిరానావర్తకుల తంతి

అమ్మకం పన్నుబిల్లునుగూర్చి కేంద్రార్థిక మంత్రికి

హైద్రాబాద్, నవంబర్ 28

కిరానావస్తువులు, ఎండినపండ్లు, అత్తరు, రసాయన పదార్థాలు, దేశీ మందులు మొన్నగునవి అమ్మకంపన్ను బిల్లు వర్తింపుకు మినహాయిస్తూ నిర్ణయాలు తీసుకోవలసిందిగా హైద్రాబాద్ కిరానావర్తకులు నేడు కేంద్రార్థికమంత్రికొక తంతి పంపారు.

ఇప్పటికేయివిధిగుమతి వస్తువుల యినందున పన్నుల భారం బాగా ఉందనీ లైసెన్సుదార్లకు బిల్లులాభ సాటిగాఉందనీ వీరు తమ తంతిలో పేర్కొన్నారు.

మెట్రిక్ స్కూలర్ పిల్లలు

హైద్రాబాదు, నవంబర్ 28

మెట్రిక్యులేషను తరువాత భారతదేశంలో ఉన్నత విద్యాభ్యాసం కొరకై భారత ప్రభుత్వం ఇచ్చే మెట్రిక్ స్కాలర్ పిల్లల విషయమై ఇటీవల చేయబడిన పత్రికా ప్రకటనలో ఆయా విద్యాసంస్థల అధికారులకు దరఖాస్తులు పెట్టుకోవడానికి చివరి తేదీ 1956 నవంబరు 25 అని తెలుపబడింది. కాని ఇప్పుడు ఆ తేదీ 1956 డిసెంబరు 5 వరకు పొడిగింపబడింది.

ఈజిప్టుపై పుల్లీయుద్ధ చర్యలకు అవకాశం

దురాక్రమణదళాలు వైదొలగకుంటే ఈమారు ఊరుకోబోమని హెచ్చరిక

వాషింగ్టన్, నవంబర్ 28

ఈజిప్టు భూభాగంనుండి వైదొలగడానికి బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ దేశాలు నిరాకరిస్తున్నందువల్ల మళ్ళీ యీజిప్టుపై శత్రుదళం పారంభం కాగల ప్రమాదాన్ని గూర్చి ప్రపంచ ప్రజలకొక హెచ్చరికను కెయిరో రేడియోనుండి ఈజిప్టు ప్రభుత్వం నేడు బ్రాడ్‌కాస్టుచేసింది.

ప్రపంచశాంతి పరిరక్షణకోసమని ఈజిప్టు తన స్వాతంత్ర్యాన్ని కోల్పోవడానికి అంగీకరించదని యిందులో పేర్కొనడం జరిగింది.

ఈజిప్టుమీద ఆంగ్లో - ఫ్రెంచి-ఇజ్రాయిల్ దురాక్రమణకు పూర్తి బాధ్యత బ్రిటన్‌దేనని కెయిరో రేడియో ప్రసారం ఈజిప్టు ప్రభుత్వం ప్రకటించింది, పోర్టుసైడ్‌మీద దాడి జరిగినప్పుడు సూయెజ్ వ్యవహారం మీద బ్రిటన్, ఫ్రాన్స్‌లతో సమాలోచనలకు ఈజిప్టు సన్నాహాలు జరుపుతున్నదనీ అక్టోబరు 29న జెనీవాలో శిఖరాగ్ర సమావేశం తలపెట్టబడిందనీ కాని బ్రిటన్ పొల్లాసనిరాకరించిందనీ ఆరోపిస్తూ ఈజిప్టుపై దాడికి ఇజ్రాయిల్‌తో బ్రిటన్ ఒడంబడిక చేసుకొని ఉండడమే ఇందుకు కారణమనీ కెయిరో ప్రసారం వివరించింది.

నేపాల్ ప్రధాని

బొంబాయి రాష్ట్రంలో డిసెంబరుమొదటివారంలో పర్యటన

బొంబాయి, నవం 28

నేపాల్ ప్రధాని శ్రీ టంకా ప్రసాద్ ఆచార్య నెలలో 20 మంది బృందంతో డిసెంబర్ 8 నుండి 12 వరకు బొంబాయి రాష్ట్రంలో పర్యటించనున్నారు.

8వ తేదీన ఆయన అజంతా, ఎల్లోరాలను చూసేందుకు పూనాకు వెళ్తారు. 10వ తేదీన బొంబాయికివచ్చి 12న పూనాకు వెళ్తారు. 13వ తేదీ ఉదయం ఆయన బెంగళూరు వెళ్తారు.

పారిశ్రామిక వ్యవహారాలు

సేమ్ చౌఎన్‌లై నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ ఆడిటోరియంలో ఉదయశంకర్ బృందం నమర్పించిన భారతనాట్యాన్ని (పాడోప్లే) సందర్శించారు.

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూబోర్డు

పని ప్రారంభం

హైదరాబాదు, నవం 28

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూబోర్డు సక్రమంగా పనిచేయడం ప్రారంభమైనది- ఆంధ్రనుండి రావలసిన రికార్డులన్నీ ఇక్కడికి చేరినవి- బాటీ సర్దడం అవసర కార్యకలాపాలు ప్రారంభించడం మొదలయినది- రెవెన్యూమంత్రి కె-వి- రంగారెడ్డి గారు, రెవెన్యూబోర్డు అధికారుల సమావేశపరచి బోర్డుకు సంబంధించిన వివిధ శాఖల అనుసరణీయమైన కార్యవిధానాల నిర్ణయించారు.

ప్రకటన

ఇందుమూలమున ఎల్లరకు తెలియ చేయునదేమనగా శ్రీ గొట్టా నర్సమ్మ జౌజే నరసింహారెడ్డి హా॥ ఖాంజీపేట, తా॥ జనగామ గారు 15 సంవత్సరముల క్రింద ఇల్లిరికము ఉంచుకొనినది ఆనాటినుండి అత్తవారింటిలోనే ఉండి వ్యవహారము, జిరాయితీ పనులు చేసికొనుచున్నాను. కాని ఇప్పుడు నన్ను నష్టపెట్టు తలంపుతో మా హిస్సాకు గల 120- 122- 123- 140 నుండి 143, 130 నుండి 135 వరకు నెంబర్లు గల తరీ వ ఖుష్కీ భూములు అమ్మవలచినది. ఎవరైన కొనిన యెడల నాకగు నష్టమునకు కొన్నవారు బాధ్యులగుదురు అని హెచ్చరిస్తున్నాను. అదాలతులో బాజాబితా కేసు నడుపగలను.

ఇట్లు

కొరిపల్లి నర్సింహారెడ్డి

ఖాంజీపేట, తా॥ జనగామ.

ప్రతివారికి

ముఖ్య అవసరమయిన

కవిరాజ్ ఎన్.ఎన్. సెన్ వారి

భాస్కరారిష్ట:- దగ్గు, జలుబు రొమ్ము పడిశము, పెన్యుమోనియా, మొదలగు వాటిని వెంటనే తగ్గించు దివ్యౌషధము అన్ని విధములైన గుండె బలహీనత మున్నగు వాటికి తగిన ఔషధము.

అమృతవల్లి కషాయం:- రక్త వృద్ధికి దివ్యౌషధము ఎనీమియా, బలహీనత, కాలిన పుండు, కాట్లు మున్నగు చర్మవ్యాధుల నివారణకు పని చేయును. ఈ ఔషధము యొక్క ప్రతిబిందువు అధికరక్తము నుంచి ఆరోగ్యము నొసంగును.

కస్తూరి కల్ప రసాయనం:- గుండె బలహీనత లేక గుండె జబ్బులకు మరి విజ్ఞతరమైన గుండె వ్యాధులకు అమోఘముగా పని చేసి వెంటనే జవాబు ఇచ్చును

ప్రసూతి అరిష్ట:- గర్భిణీ స్త్రీలకు పసిబిడ్డ తల్లులకు మంచిగుండు మలబద్ధమును పోగొట్టి చెడుపదార్థమును విసర్జించి మంది ఆరోగ్యమును చేకూర్చునట్టి ఔషధము.

కవిరాజ్ ఎన్.ఎన్. సెన్ & కం

ప్రైవేట్ లిమిటెడ్

18/1 & 19 లోవర్ ఛిత్పూర్ రోడ్,

కలకత్తా-1



సుముఖ సం॥ కార్తిక బ॥ ద్వాదశి
సు. 1-1 చిత్త, ఉ. 10-56
సా. వ. 4-37 మొ, 6-14
తిథి 13 ॥

కర్మ, భక్తి, జ్ఞానము

కేవలం కర్మ, కేవలం భక్తి, కేవలం జ్ఞానం అనే ఈశ్వర సేవామార్గమును నే నంగీకరింపను. కొంత భక్తి, కొంత కర్మ, కొంత జ్ఞానం అనే అవసర వాదాన్ని నే నంగీకరింపను. మొదట కర్మ, పిదప భక్తి, పిమ్మట జ్ఞానము అనే క్రమ వాదమును సైతం నే నంగీకరింపను.

బర్ఫీ ముక్కను నోటిలో వేసికొని, దాని ఆకారాన్ని తిని, బరువును మ్రింగి, మాధుర్యాన్ని రుచి చూచెదము. అట్లే, జీవితం యొక్క విభాగాలన్నింటా కర్మ, భక్తి, జ్ఞానములు నిండి యుండవలెను. ప్రతి కార్యం సేవామయం, ప్రేమ మయం, జ్ఞాన మయం కావలెను.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 నవంబర్ 29

గురువారము

కాశ్మీరుపై అట్లీ ప్రకటన

ఈ మధ్య భారత దేశమును మరియు పాకిస్థాన్‌లలో పర్యటన చేసి వెళ్ళిన మిస్టర్ అట్లీ కాశ్మీరును గూర్చి తను అభిప్రాయాలను తెలుపుచు లండన్‌లోని ఒక పత్రికకు వ్యాసము వ్రాసినారు. ఈ వ్యాసము భారత దేశీయులే కాక ప్రపంచములోని ఇతర దేశీయులు కూడ ముఖ్యముగా గమనించదగి యున్నది. మన దేశమునకు స్వాతంత్ర్య ప్రాప్తి కలిగి మరియు మన దేశము ఇండియా-పాకిస్థాన్‌లుగా విభజన జరిగినపుడు ఇంగ్లండుకు మిస్టర్ అట్లీ ప్రధాన మంత్రిగా నుండిరి. ఇందు వలన ఆయన అభిప్రాయాలకు ప్రత్యేక ప్రాధాన్యము కలదు. అంతేగాక భారత దేశము యొక్క కాశ్మీరు విధానమును గూర్చి విదేశాలలో పాకిస్థాన్ గావించుచున్న అసత్య ప్రచారము, నిందారోపణలు గమనించినప్పుడు ఇవన్నియును తప్పులతడక లనియు, దురుద్దేశములో చేయబడుచున్న ప్రచారమనియు, మిస్టర్ అట్లీ వ్యాసము చక్కగా ఋజువు చేయుచున్నది. అందు చేత గూడ యీ వ్యాసము ప్రత్యేక ప్రాధాన్యము వహించుచున్నది.

భారత యూనియన్‌లో కాశ్మీరు ప్రవేశమును గూర్చి ప్రస్తావించుచు కాశ్మీరు రాష్ట్రము ఖచ్చితముగా ఇండియాలో చేరుటకు నిర్ణయించినదని మిస్టర్ అట్లీ తమ వ్యాసములో స్పష్టీకరించినారు. ఆయన తన పర్యటనలో కాశ్మీరుకుగూడ వెళ్ళి అక్కడి పరిస్థితులను స్వయముగా పరిశీలించి యుండిరి. కాశ్మీరులో ప్రజల చేత యెన్నుకోబడిన ప్రజా ప్రతినిధి సభ కాశ్మీరు రాజ్యాంగమును ఆమోదించి, భారత దేశములో కాశ్మీరు ప్రవేశమును బలపరచుచు తీర్మానించినది. అక్కడి ప్రజల అభిప్రాయము గమనించి భారత దేశములోని అంతర్భాగముగా కాశ్మీరు ఇండియా యూనియన్ చేరవలెనని ప్రజా ప్రతినిధి సభ నిర్ణయించినది. ఈ నిర్ణయమునకు కాశ్మీరు ప్రజల యొక్క సంపూర్ణ ఆమోదము కలదు. ఈ సత్యము మిస్టర్ అట్లీ స్వయముగా పరిశీలించి, ప్రపంచమునకు వెల్లడి చేసి యున్నారు. ఇకనైనను యీ విషయమై పాకిస్థాన్ తన ప్రచారమును ఉపసంహరించుకొనుట సమంజసముగా నుండగలదు.

కాశ్మీరు పరిపాలనను గూర్చి వ్రాయుచు "..... ప్రస్తుత పరిస్థితిని తెలుసుకొనుట కొరకు నేను కాశ్మీరు ప్రధానితోను, ఆయన సహచరులతోను సంప్రదింపులు జరిపినాను. కొన్ని సంవత్సరాల క్రింది ఉద్రిక్తత తగ్గి, కాశ్మీరు విభజన స్థిరమైనట్లు ప్రజలు నమ్ముచున్నారని నేను గ్రహించినాను. ప్రజలందరు అభివృద్ధి పథకాలను అమలు జరుపుటలో నిమగ్నులై యున్నారు. విద్యాభివృద్ధి వేగముగా జరుగుచున్నది. ..... సాంఘిక పురోభివృద్ధిని గురించి వివరాలు సేకరించినాను. అవి ప్రశంసించదగి యున్నవి. ..... కార్మికుల నిర్మాణ స్థితి చాల బాగుగా నున్నది. యాత్రికుల కొరకు సౌకర్యాలు నాకు యెక్కడను కనుపించనంత బాగుగా నున్నది. ..... మొత్తము మీద ప్రభుత్వము క్రింది నుంచి మీ దివరకు ప్రజాస్వామ్య యుతముగా నున్నది. కాశ్మీరు స్పష్టముగా ఇండియా యూనియన్‌లో చేరుటకే నిర్ణయించుకొనినది" అని ఉద్ఘాటించినారు. ఈ ఉద్ఘాటన కాశ్మీరులో వాస్తవిక పరిస్థితులను చక్కగా చిత్రించుచున్నది. ఇందువలన విదేశాలలో యీ విషయమై భారత దేశమును గూర్చి దురుద్దేశములో చేయబడుచున్న దుష్ప్రచారము అరికట్టబడగల దనియు, ప్రపంచమునకు సత్యము తెలియగల దనియు ఆశించవచ్చును.

అటవీ పరిశోధన సంస్థ

డిసెంబర్ 6 నుండి 8 వరకు

శతాబ్ద్యుత్సవం

హైదరాబాద్, నవం 28

డెహరాడూన్‌లోని అటవీ పరిశోధనా సంస్థ శతాబ్ద్యుత్సవాలలో పాల్గొనడానికై ఆంధ్రప్రదేశ్ అడవుల చీఫ్ కన్సర్వేటర్ జాలిరాయ్ వెళ్ళనున్నారు- ఇది డిసెంబర్ 6 నుండి 8 వరకు జరుగుతుంది.

వీరుకాక ఆంధ్రప్రదేశ్ నుండి మరో ఇద్దరు కన్సర్వేటర్లు అక్బర్ అలీఖాన్, బి. వెంకట్రిగారలు కూడా ఈ శతాబ్ద్యుత్సవాలలో పాల్గొంటారు-

భారతప్రధానికై యు. ఎస్. అధ్యక్ష విమానం

వచ్చేనెల లండన్‌కు పంపబడగలదు

వాషింగ్టన్, నవంబర్ 28

భారతప్రధాని నెహ్రూను యునైటెడ్ స్టేట్సులో నాలుగురోజులపాటు పర్యటించుటకు తీసుకొని వెళ్ళేందుకై వచ్చేనెల లండన్‌కు ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ తన అధ్యక్ష విమానం కొలంబైన్ థర్డును పంపుతున్నాడు.

ఈ విమానాన్ని ఉపయోగించుకొనవలసినదిగా ఇవ్వబడిన ఆహ్వానాన్ని భారత ప్రధాని కృతజ్ఞతాపూర్వకంగా అంగీకరించారని నిన్న భారత రాయబార కార్యాలయంవారు తెలిపారు. ఇదే విమానం నెహ్రూగారు అటావాపుండి తిరిగి లండన్ వస్తే తీసుకు వెళ్ళగలదు. కెనడాలో వీరు రెండు రోజులు పర్యటిస్తారు.

శ్రీ రొక్కం దొర ఎన్నిక నిక్కం

హైదరాబాద్, నవం 28

ఆంధ్రప్రదేశ్ శాసనసభాధిపతిగా శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొర ఎన్నుకోబడుటకు ఎక్కువ అలకాశాలు గలవని విశ్వసనీయ వర్గాల ద్వారా అతివిశ్వసనీయంగా తెలుస్తున్నది. శ్రీ అయ్యాదేవర కాళేశ్వరరావుగారు యీ వయస్సులో ఇంత శ్రమ పడబూనికి కారణమేమిటా అని కొందరు శాసన సభ్యులు ముక్కుపై వ్రేలువేసుకుంటున్నారని మాడరన్ న్యూస్‌సర్వీస్ భోగట్టా-

రోడ్ల నిర్మాణానికి రు. 43,000

సికింద్రాబాద్ కార్పొరేషన్ మంజూరి

సికింద్రాబాదు, నవం 28

చిన్నరోడ్డుల మరమ్మతు చేయడానికి సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ రు. 43 000 కేటాయించినట్లు తెలుస్తున్నది. ఈ రోడ్ల నిర్మాణం పద్మారావునగర్, లాల్‌పేట్, బిలకలగూడ, జతుకమ్మకుంట కలాసిగూడలో జరుగనున్నది,

ఆంధ్రప్రదేశ్ శాఖాధిపతులు, కార్యదర్శులు

మూడురోజుల సమావేశం ప్రారంభం

హైదరాబాదు, నవం 28

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులు, అధిపతులు మూడురోజుల సమావేశం నేటి ఉదయం సెంట్రల్ సెక్రటేరియట్, కమిటి రూమ్‌లో ప్రారంభమయినది- ఆంధ్రప్రదేశ్‌లో తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో జరిగినదని రెండవ ప్రణాళిక కాలంలో చేయవలసిన పనులు ఇందు సమీక్షింపబడుతవి-

నేటి సమావేశానికి ప్రధానకార్యదర్శి శ్రీ- పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు- వ్యవసాయం, అటవీశాఖ, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన స్కీములు ఈ రోజు చర్చింపబడినవని తెలుస్తున్నది-

ఆయుర్వేద విద్యాలయ స్థాపనాకావశం

సిద్దిపేట, నవం 28

ఆయుర్వేద వైద్యుల మహాసభ ఇక్కడ నవం25వ తేదీన డా॥ యం. కృష్ణారావు అధ్యక్షతన జరిగినది. ఆయుర్వేద విద్యాలయం ప్రారంభించాలని మహాసభ సభికులచే తీర్మానింపబడినది. ఆయుర్వేద సంఘమునకు డా॥ కృష్ణారావు అధ్యక్షుడుగాను, డా॥ తిరుమలయ్య కార్యదర్శిగాను ఎన్నుకోబడినారు- వీరుకాక ఇంకా ఏడుగురు సభ్యులచేత ఒక కార్యనిర్వాహక వర్గము గూడ ఎన్నుకోబడింది-

అచ్చంపేట తాలూకాలో పంటల దుస్థితి

ప్రభుత్వం పనులు కల్పించాలని విజ్ఞాపన

వెలటూరు, నవం 28

అచ్చంపేట తాలూకా వెలటూరు గ్రామముండి డి- సత్యనారాయణ శర్మ ఇలా తెలుపుచున్నారు: అచ్చంపేట తాలూకాలో గత రెండునంవత్సరములనుండి అధికవర్షాలవల్ల పంటపైర్లు నష్టమైనవి- ఈ సంవత్సరము గత సంవత్సరమునకంటే అధికవర్షమువల్ల పునాసపైర్లు, ఆనివరి కీడుపుచులు తగిలి విత్తనముల ఆశలేక చెడిపోయినవి- దుక్కులలో గడ్డి పెరిగి దున్నుటకు అవకాశము లేక విడిచిపెట్టినారుకొందరు! ధైర్యంతో సాహసించి దుక్కులను సిద్ధము చేసి విత్తనములు చల్లిన తరువాత వర్షములు కురిసి చెడిపోయిన వారు కొందరు తమతమ ఆశలనువీడి విమియాతోచకుండా నున్నారు- యిట్టి స్థితిలో యున్న రైతులు ప్రభుత్వముపై ఆశపెట్టుకొని యున్నారు- పరిస్థితులు ఇలా ఉన్నందున ఈ తాలూకాలో ప్రభుత్వము పనుల గల్పించినట్లయితే రైతులు మరియు కూలీలు తమ జీవితాన్ని వచ్చేపంటలవరకు గడుపుకునే అవకాశము యుండగలదు.

అధికవర్షాలవల్ల రెండు సంవత్సరములనుండి ఈ తాలూకాలో కరువు ఏర్పడినది- రైతుయొక్క దుస్థితి ఇలా వుండగా ప్రభుత్వమువారు తకావీ డబ్బు చెల్లించటానికి ఉత్తర్వులు జారీచేసినారు- ఇట్టిదుస్థితిలో రైతులకు గోరుచుట్టుపై రోకటిపోటు మాదిరిగా నున్నది- రైతులకు తకావీ అప్పుల విషయము ఈ సంవత్సరమువరకూ ఆపివేయవలయును- సర్కారి రఫుం మొత్తానికి మాఫీ యివ్వవలయును అని నా మనవి.

ధాన్యము ధరలు విపరీతముగా పెరిగి పోవుచున్నవి- గాన కొన్ని చౌకడిపోలు ఏర్పరచగలరని కోరుచున్నాను.

నూనెగనుల అన్వేషణ కార్యక్రమం

నవంబర్ మధ్యలో

సోవియట్ ప్రవీణుల రాక

న్యూఢిల్లీ, నవం 26

భారతదేశ నూనెగనుల పరిశీలన కార్యక్రమంలో తోడ్పడడానికి రష్యాకు చెందిన 26 మంది ప్రవీణులు వచ్చేనెల మధ్యలో భారతదేశానికి రాగలరు.

తూర్పు పంజాబులో నూనెగనుల పరిశీలనలో యీ బృందం పాల్గొనగలదు- ఆ పరిశీలనకుగాను సిబ్బందికీ, పరికరాలకు 14 లక్షల రూపాయలు వ్యయం కాగలవు.

భారత ప్రభుత్వ సహజ సంపదల మంత్రి శ్రీ కె-డి- మాలవీయ 1955 అక్టోబరులో రష్యా వెళ్ళినప్పుడు భారతదేశ ఖనిజ సంపదల పరిశీలనల విషయమై సోవియట్ అధికారులతో చర్చలు జరిపారు- తర్వాత ఒకసోవియట్ నిపుణులబృందం భారతదేశానికి వచ్చి నూనెగనుల పరిశీలన విషయమై కొన్ని సిఫారసులను చేసినది- ఈ పథకానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద 30న్నర కోట్లరూపాయలు వ్యయపరచబడగలవు- ఈ పథకం క్రింద సోవియట్ రష్యా చెందిన 174మంది ప్రవీణులు భారతదేశానికి రాగలరు.

సైకిల్ మోటార్ బోల్తా

నీరటికాని మరణం

దోభీపేటమునగాల, 28 11-56

వారము దినముల పైన పంగారెడ్డి తాలూకా కంది గ్రామములో బారాస్తాపై శంకర్‌పల్లి పోలీసు అమీను శ్రీ పులిరాజాగారి సైకిల్ మోటారు క్రిందపడి అక్కడి నీరటికాడు 60 సంవత్సరముల మరి అనుదు మృతి చెందినాడు.

కార్తిక మహోత్సవము

వెలటూరు, నవం 28

వెలటూరు తాలూకా అచ్చంపేట గ్రామములో కార్తిక శుద్ధ పాడ్యమి మొదలు గ్రామయాత్ర భక్తిశ్రద్ధలతో జరుపబడుచున్నవి.

1957 రిపబ్లిక్ దినోత్సవ సన్నాహాలు

న్యూఢిల్లీ, నవంబర్ 28

1957 జనవరిలో రిపబ్లిక్ దినోత్సవాలను విస్తృతపరచడానికి నియమింపబడిన అంతర్రాష్ట్రీయ సమన్వయ సంఘం యిక్కడ రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్- కె వెల్లోడీ అధ్యక్షత వహించారు- రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు. వచ్చే రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో జానపద నృత్యాలు మొదలయినవి కొన్ని చేర్చాలంటూ రాష్ట్రప్రభుత్వాలు చేసిన ప్రతిపాదనలను గురించి పథకులు చర్చించారు. రకరకాల జానపద నృత్య సంగీత, వేష ప్రదర్శనాలతో కూడిన కార్యక్రమం శాస్త్రీయంగా రూపొందించబడింది- అనేక కొత్త అంశాలు ఈ కార్యక్రమంలో చేర్చబడతాయని తెలుస్తున్నది.

వర్క్‌సూపర్‌వైజర్ల శిక్షణ కేంద్రం

భారత్ సేవక్ సమాజ్ చే నిర్వహణ

హైదరాబాద్, నవం 28

భారత్ సేవక్ సమాజ్ రాష్ట్ర శాఖ డిసెంబర్ 15 నుండి టోలిచౌకిలో వర్క్‌సూపర్‌వైజర్లు అర్గనైజర్లకై శిక్షణ కేంద్రాన్ని తెరువగలదు-

ఏలికలుండి వర్క్‌సూపర్ వైజర్లకు అర్గనైజర్లకు వరుసగా ఒక సంవత్సరం మరియు ఆరునెలల పాటు శిక్షణ యివ్వబడుతుంది. శిక్షణ పూర్తి అయినతర్వాత నాగార్జున సాగర్ ప్రాజెక్టులో వీరు పనిచేయవలసి ఉంటుంది. వర్క్‌సూపర్ వైజర్లు సబ్ ఓవర్‌సీయర్ల క్రింద పనిచేస్తారు. అర్గనైజర్లు సాంఘిక సేవ చేస్తారు.

ఈ సందర్భంలో భారత ప్రభుత్వం రు- 51 వేలు భారత సేవక్ సమాజం రు- 12వేలు ఖర్చుపెట్టుకున్నది. ట్రైనింగు కాలంలో అభ్యర్థులకు నెలకు 40 చొప్పున యివ్వబడుతుంది.

ఒకింతకు రెండింతలు

హైదరాబాద్, నవం 28

ఖైరతాబాదు నివాసి లక్ష్మణరావు అనే అతన్ని ఇద్దరు వ్యక్తులు తాము బంగారం కొండి వస్తువుల ఒకింతకు రెండింతలు చేయగలమని నమ్మించి ఒక ఉంగరాన్ని, ఏబది రూపాయిలను అపహరించారు. పోలీసులు ఈ మోసగాళ్లకై వెతుకుతున్నారు.

నగరంలో దొంగతనాలు

హైదరాబాద్, నవం 28

బంగారు మెట్టులోగల మీర్ మహమదుఅలీ అనే అతని ఇంట మూడు తోలల క్రితం రు. 400 విలువగల ఆస్తి అపహరింపబడినది. గోడకు కన్నంవేసి దొంగలు ఇంట ప్రవేశించి తమ పనిని ముగించుకొన్నారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

... ...

మహఫూద్దీన్ అనే అతను అనుమానింపదగిన పరిస్థితుల్లో వ్యవహరిస్తుండగా నగరపోలీసు కైమ్ బ్రాంచి కి-ఐ- డి- అరెస్టు చేసి సోదా చేయగా అతనినుండి రు. 11 పందల విలువగల టేప్‌సెట్లు క్రొకరీ మున్నగు సామగ్రి పట్టుబడినది.

... ...

సెక్షన్ 420 ఐ. సి. పి. సి అనుసరించిన యాజ్ మహమదుఖాన్ అనుఅతన్ని నగర పోలీసు తమ కస్టడీలోనికి తీసుకొన్నది.

ఇతను 1952 ఆగస్టు నెల 12 వ తేదీ మరియు 1952 అక్టోబరు 13 వ తేదీలలో అబిడు రోడ్డుపై ఎలక్ట్రానిక్ పోస్టాఫీసునుండి తాను హబీబ్‌నగరు యొక్క శ్రీమతి ఇనాయత్ ఖాతూన్ గార్డియన్‌ను అని చెప్పి ఆమె ఖాతా నుండి రు. 5914 తీసుకొన్నాడట.

పారిశ్రామిక వివాదాల పరిష్కారం

హైదరాబాద్, నవంబర్ 28

1947 పారిశ్రామిక వివాదాల చట్టం 4 1 సెక్షన్ క్రింద లభించిన అధికారాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నరు, తిరువేళ్లూన్న కన్సీలియేషన్ ఆఫీసర్లను నియమించారు. ఈ నియామకాలు యీ నోటిఫికేషన్ అధికార గెజెట్‌లో ప్రకటింపబడిన తేదీ నుండి అమలులోనికి వస్తాయి. ఈ అధికార్లు పారిశ్రామిక వివాదాలలో మధ్యవర్తులుగా పనిచేస్తూ వాటి పరిష్కారానికి తోడ్పడుతారు. ఈ ప్రకటనతో, యీ సందర్భంలో యిదివరకు పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వం కాని, ఆంధ్ర ప్రభుత్వం కాని జారీ చేసిన నోటిఫికేషనులు అన్నీ రద్దు అవుతాయి

లేబర్ కమిషనర్ మొత్తం రాష్ట్రం, లేబర్ అసిస్టెంటు కమీషనర్లు మొత్తం రాష్ట్రం లేబర్ ఆఫీసర్, హైదరాబాదు సర్కిల్ 1, 2వ సర్కిల్‌క్రింద గల ప్రాంతాలు మినహా హైదరాబాదుజిల్లా, లేబరు ఆఫీసరు, హైదరాబాదు 2వ సర్కిల్ టాంక్‌బండ్, కవాడిగూడా ప్రాంతాలు మినహా హైదరాబాదు నగరం మూసినీవల్ నరిపాడ్డు లలోగల ప్రాంతాలు, మెదక్, మహబూబ్‌నగరం జిల్లాలు, లేబర్ ఆఫీసరు, నిజామాబాదు నిజామాబాదు జిల్లా; లేబర్ ఆఫీసర్, వరంగల్లు; వరంగల్లు, ఖమ్మం, నల్గొండ జిల్లాలు, లేబరు ఆఫీసర్, పెద్దపల్లి ఆదిలాబాదు, కరీంనగరం జిల్లాలు, లేబరు ఆఫీసరు, విశాఖపట్నం శ్రీ కాకుళం, విశాఖపట్నం జిల్లాలు, లేబరు ఆఫీసరు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా లేబరు ఆఫీసరు, ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా లేబరు ఆఫీసరు, విజయవాడ కృష్ణాజిల్లా; లేబరు ఆఫీసరు, గుంటూరు గుంటూరు జిల్లా, లేబరు ఆఫీసరు, కర్నూలు (యిప్పుడు అనంతపురం), కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలు, లేబరు ఆఫీసరు నెల్లూరు నెల్లూరు, చిత్తూరు జిల్లాలు.

హిందీ పరీక్షలు

హైదరాబాద్, నవం 28

హైదరాబాద్ హిందీ ప్రచార సంఘ కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు: 1957 ఫిబ్రవరి 23,24,25 తేదీలలో జరుగబోవు దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి ఉన్నత (ప్రవేశిక, విశారద, ప్రవీణ) పరీక్షలకు దరఖాస్తులు డి- 5-12-56 లోగా 'కార్యదర్శి' హైదరాబాదు హిందీ ప్రచార సంఘము 327 రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదుకుగాని కేంద్రసభకుగాని పరీక్షా రుసుములతో కూడా పంపవలెను- ఆలస్య రుసుముతో డి- 12 12-56 వరకు పంపవచ్చును- ఆలస్యమునకు అదనపు రుసుము ఒక్క రూపాయిమాత్రమే.

డిసెంబర్‌లో శ్రీ సంజీవరెడ్డి మద్రాసు ప్రయాణం

హైదరాబాద్, నవం 28

ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాలను పరిష్కరించుకొనుటకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డిసెంబర్ 9వ తేదీన మద్రాసు వెళ్ళనున్నారు.

శ్రీ రెడ్డి మద్రాసులో కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కటాస్కర్‌ను కలుసుకొని సరిహద్దు వివాదాంశములను గురించి సంప్రదిస్తారు- అనంతరం ముఖ్యమంత్రి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్‌తో కలిసి గోదావరి నదీజలాల వినియోగం ఉభయులకు లాభదాయకంగా ఉండు మార్గాలను గూర్చి చర్చిస్తారని తెలుస్తున్నది.

శ్రీ త్రివేది

హైదరాబాదు, నవం 28

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చందూలాల్ త్రివేది రాష్ట్రీ రాజస్థానిలో ఈ డిసెంబర్ 6 నుండి 16 వరకు ఉండబోవడంలేదు. గురువారంనాడు వెజవాడమీదుగా వాల్తేరు వెళ్లి ఆంధ్ర విశ్వవిద్యాలయస్నాతకోత్సవంలోను ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశాలలోను పాల్గొనగలరు.

లేఖావళి

ఎ. ఐ. ఆర్. కు ఎన్ని కిలోవాట్లు?

అయ్యా!

లక్నోలో తీసివేసిన పాత రకిలోవాట్లు, మీడియం వేవ్ ట్రాన్స్‌మీటర్ తీసుకువచ్చి హైదరాబాద్‌లో పెట్టదలచినట్లు వింటున్నాం. ఇదివరకే ఇటువంటిది హైదరాబాద్ రేడియో స్టేషన్‌లో ఉన్నది- ఈ స్టేషన్‌లోనే 10 కి.వా. షార్టువేవ్ ట్రాన్స్‌మీటర్ ఏర్పాటు చేయాలని సంకల్పమని తెలిసింది- దీనితోపాటు 50 కి.వా. మీడియం వేవ్ ట్రాన్స్‌మీటరు ఏర్పాటు చేస్తే, అటు శ్రీకాకుళం మొదలుకొని ఇటు చిత్తూరువరకు ఉన్నముక్కోటి ఆంధ్రులు సంవత్సరం పొడవునా, అన్ని కాలాలలోను విశదంగా వినడానికి వీలౌతుంది. హైదరాబాద్ ముఖ్యంగా భారతదేశానికి ఉత్తర దక్షిణ సంగీత సమైక్యతకు కృషిచేసి, ఇప్పటికి చేస్తూన్న సౌకర్యమైన ప్రదేశం. ఈవిషయం కేంద్ర ప్రభుత్వం గమనించి తక్షణమే పైకోరికనిర్వాహం చేయగలరని నమ్ముతున్నాను-

హైదరాబాద్ | బి.యస్.
తి. 29-11-56 | రాజ్‌రెడ్డి
హైదర్‌గూడ

పెరు పంటల నష్టం

అయ్యా!

హైదరాబాదు రాష్ట్రంలో మొదట జిల్లా విశాఖపట్నం తాలూకా మొదలుకొని, హైదరాబాదు జిల్లా పహాడు తాలూకా, నంగారెడ్డి తాలూకా, శంకరపల్లి పట్టి గ్రామాలలో అధిక వర్షాలవల్ల పునాస పంటలు నష్టపడినందున రబ్బీపంట అయిన జొన్న ఉండునని ఆశలో ఉంటిమి కాని అదికూడ జొత్తిగా ఫలించ నందున రైతులు నష్టపడి ఈ ప్రాంతములలో తిండి కరువు ఏర్పడినది. ఇది ఇలా ఉండగా రాత్రింబవళ్ళు దొంగలు దిన దినము మితిమీరి దోపిడీలు సాగిస్తున్నారు. గొర్రెలు, పందులు, ఆవులను, ఎడ్లను దొంగిలించడమేకాక ఇండ్లలో దాడులు చేసి దోపిడీ చేయుచున్నారు. పై అధికారుల దృష్టిలోకి తేగా ఏలాంటి చర్య తీసికొనలేదు- ప్రజలలో అధికారులపై అవిశ్వాసము ఏర్పడినది. వారము దినముల క్రితము విశాఖపట్నం తాలూకా గంగ్యాడ గ్రామ మూడుములో వర్తకులఇండ్లలో మారణాయుధాలయిన కత్తి దొంగలు ప్రవేశించి సుమారు 15000 అస్తి దోచుకున్నట్లు తెలుస్తున్నది. ఏ ప్రజా నాయకుడును, ప్రభుత్వోద్యోగియు ప్రజల కష్టనష్టములను విచారించువారు లేరు. కావున దయామయులగు గవర్నరుగారు మరియు ప్రధానామాత్యులుగారు మా గ్రామాదులలో పర్యటించి నిజా నిజములు తెలిసికొని పతితులకు తగు సహాయము చేయగలరని కోరుచున్నాము.

ఇట్లు

జూకారెడ్డి,

తి. 28 11.56 దోభీపేట, మునగాల

త్రివేండ్రంపరిస్థితిపై వాయిదా తీర్మానం

లోకసభలో త్రోసివేత

న్యూఢిల్లీ, నవం 28

కమ్యూనిస్టు నాయకుడు ఎ-కె-గోపాలన్ ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని చర్చకు పెట్ట డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నిరాకరించాడు.

త్రివేండ్రమ్‌లో కేరళ హైకోర్టు బెంచిని పెట్టాలని ప్రజలు జరుపుతున్న ఆందోళన సందర్భంగా దాదాపు వందమంది స్థానిక ప్రముఖులు అరెస్టు చేయబడటం, కేసులు పెట్టబడటం జరిగిందని ఇందువల్ల ఏర్పడిన క్లిష్టపరిస్థితిని చర్చించుటకై ఈ తీర్మానం కోరుచున్నది.

హోం మంత్రి పండిత్ పంత్ ఆందోళనకారులు శాంతి భద్రతలకు భంగం కలిగించుటవల్ల కొందరు అరెస్టు చేయబడటం మరికొందరికి వ్యవహారం చేయబడటం జరిగిందని అన్నారు.

నేటి వ్యాపారరంగము

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంట్
లైసెన్సు నం. 4941
(కల్లాకు రేట్లు)
హైదరాబాద్, 28-11-1956

120 రేట్ల వల్లా ఒక్కంటికి

దొడ్డు బియ్యం	51-0-0	53-0-0
సంబల్లు కా॥	54 0-0	56 0-0
సంబల్లు తూ॥	59-0-0	61-0-0
సాంబల్లు	66-0-0	72-0-0
సూకలు	40-0-0	42-0-0
కరంగల్ సాంబ	72-0-0	75-0-0
కందులు పెద్దవి	46-0-0	47-8-0
కందులుతిన్నవి	42-0-0	43-0-0
మినుములు	55-0-0	66-0-0
పెసలు	46-0-0	49-0-0
శెల్లం	39 0 0	42-0-0
శెల్లబొన్నలు	47-0-0	54-0-0
పచ్చబొన్నలు	39-0-0	40-0-0
మిరపకాయలు	80-0-0	190-0-0
పసుపు	55-0-0	70--0
పెసర్లు		49 4-0
ఉల్లిగడ్డ కొత్తది	10-0-0	19-0-0
పుల్లిగడ్డ పాతది	15 0-0	22-0-0
చింతపండు కొత్తది	45-0-0	60-0-0
యర్రనువ్వులు		103-0-0
తెల్లనువ్వులు	105-0-0	120-0-0
ఇలాతిలనూనె (సం॥ 1.8)		55-0-0
బోధనశనగ్గింజ (సం॥ 1 8)		89-8-0
పెద్దకంకిపత్తి	61-0-0	62-0-0
చిన్నకంకిపత్తి	56-0-0	57-0-0
తనగపత్తి	51-8-0	59-0-0
ఎనరపత్తి	66-0-0	68-0-0
మినుపపత్తి	77-0-0	79-0-0
లంకపిండి		52-0-0
కనియాలు	56-4-0	60-0-0
బొగ్గెర్లు		39-0-0

12 రేట్ల మజుంతు

అల్లం	3-8-0	4-0-0
రాల్లిగడ్డ	8-0-0	9-8-0
పలుగ్గూనా		16 8 0
అలుగడ్డ		4-8-0

40 రేట్ల మజుంతు

నెయ్యి	120-0-0	130-0-0

ఈ వ్యాపారము తరతరాలు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన పక్షమున పంపవచ్చును- కొట్టించుకోవచ్చును-

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్లు)
శుక్రవారం, నవంబరు 30

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ ఎమ్ ఎస్. సుబ్బలక్ష్మి (ఎ రి), 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆం. వా; 8 15 హిం. వార్ 8-30 ఆర్. జి. హెచ్నావర్: 8-45 కన్నడ్యాలాల్: 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 గీత్ (రి), 12 50 మరాటీలో వార్తలు, 1-00 మహిళా సమాజం నిర్వహణ : రమాదేవి, రాణి రుద్రమ దేవి, నాణిక ఆరోగ్యమే మహాభాగ్యము: స్త్రీలకు వచ్చే వ్యాధులు ప్రసంగము సంగీత మూర్తిత్రయము: ముత్తుస్వామి దీక్షితులు ప్రసంగము ప్రయాణ పద్మాహం, హాస్యప్రసంగము ఇస్లాం గోష్ఠి 1-45 నాదస్వరం (రి), 1-50 తెలుగున వార్తలు, 2 00 ప్రసారసమాప్తి.

3 45 పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 కన్నడమూలాల్: 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 హిందూస్థానీసంగీతసారం, 6-00 మరాటీలో కార్యక్రమము, 6.30 గ్రామ సీమ, ఆరోగ్యవిషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు గీతావళి: ఇ. వి. ఎస్. ప్రకాశం, 7 00 తె. వా; 7-15 గ్రామసీమ, ప్రబోధసాహిత్యము భర్తృహరి సుభాషితములు ప్రసంగం గీతావళి: ఇ. వి. ఎస్ ప్రకాశం, 7-30 మంగళంపల్లి బాలమురళీకృష్ణ (మద్దాసునుండి రిలే) 8 30 జాతీయ ప్రసంగ కార్యక్రమం, 8-50 విరామ సంగీతం (రి), 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9 30 కె. వరలక్ష్మి: గీతావళి, 9 45 ఆర్. జి. హెచ్నావర్: 10 30 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

తొలిసమావేశానంతరం ఇరిగేషన్, పవర్ శాఖల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు తిరుపతి, గూడూరు బేతంచెర్ల, కర్నూలుల పర్యటనకెళ్ళి 10 డిసెంబరున తిరిగి వస్తారు. బేతంచర్లలో ఆయన విద్యుద్భక్తికి ప్రారంభోత్సవం చేస్తారు.

పొరుగు దేశం:

ప్రపంచంలోని కెల్ల ఎత్తయిన పీఠభూమి- టిబెటు

శీతోష్ణ స్థితిగతులు మున్నగు వివరాలు

"ప్రపంచపు కప్పు"గా పరిగణన పొందిన టిబెటు ప్రాంతం మైదానాలూ, వాటి పక్కలే లోయలూ, ఉన్నత శిఖరాలతో విశిష్టత పొందింది.

టిబెటు దేశములో సాలుగింట మూడు వంతుల ప్రాంతం మైదానాలూ, వాటి పక్కలే లోయలూ, ఉన్నత శిఖరాలతో విశిష్టత పొందింది.

టిబెటు దేశములో సాలుగింట మూడు వంతుల ప్రాంతం మైదానాలూ, వాటి పక్కలే 15 వేల అడుగుల ఎత్తు నేలుంది. మిగిలిన భాగం సముద్రమట్టానికి పదివేల అడుగుల పైన ఉంది. అంత ఎత్తుకు తగినవగా టిబెటు ప్రాంతం లేదనే చెప్పవచ్చును-

టిబెట్ లోతూర్పునుంచి పడమరన పర్వత శ్రేణులు వ్యాపించి ఉన్నాయి. వాటి మధ్య ఎక్కువ లోతులేని లోయలు ఎన్నో కనిపిస్తాయి.

టిబెట్ లో ఎక్కడ చూసినా పరన్సులే అన్నీ ఒకమాదిరిగానే ఉంటాయి. అవి నల్లటి ఇంకుతో వేసిన నరన్సులు కావు. ప్రమాద వశాత్తు భూమిలో పేర్పడిన పల్లాలే వర్షపు నీటికి నరన్సులుగా మారాయి. ఆ నీరు బయటకు పోయే మార్గంలేదు. సూర్యరశ్మికి ఆవిరిగా మారడం ద్వారానో, లేదా నేలపీల్చివేయడం వల్లనో, ఆ నీరు కొంతవరకూ హరించి పోతూ ఉంటుంది-

అగ్నేయాసియాలో అరేబియా సముద్రం నుంచి వచ్చు సముద్రం వరకూ గల ప్రాంతంలో ప్రవహించే నదులలో చాలా భాగం టిబెట్ లో ఉద్భవించినవే. చైనా దేశపు నదులలో అత్యుత్తర భాగంలోఉన్న నది హెయాంగ్ హో, యాంగ్-టుక్సు పర్వతాలకు దక్షిణ భాగాన జాయూనదీ ఉద్భవించింది.

వాయువ్య టిబెటు ప్రాంతం శీతోష్ణస్థితి పొడిగా ఉంటుంది. హిమాలయ పర్వతశ్రేణులు అడ్డు ఉన్నందు వల్ల నైరృతి ఋతుపవనాలు యీ ప్రాంతానికి చేరుకోలేవు- ఇక్కడ మంచుకూడా విస్తారం పడదు- ఏడాది పొడుగున ఇక్కడి కనుమల ద్వారా ప్రయాణం సాగించవచ్చును.

ఇక, ఉత్తర టిబెటు ప్రాంతం శీతకాలంలో అతిశీతలంగానూ వేసవి కాలంలో అతి వేడిగానూ ఉంటుంది- లోయలోనూ, టిబెటు తూర్పు ప్రదేశములోనూ హిమాలయ పర్వతాలకు తూర్పు ప్రాంతంలో వలే ఎప్పుడూ వర్షాలే- మంచు కూడా విశేషంగా కాలుతూ ఉంటుంది-

టిబెటన్ భాష బహురూపాలు గలది. ఇందులో మాండలికమైన అనేక భేదాలున్నాయి. టిబెటు ప్రజలకు తేనీరు అంటే పరమ ప్రీతి. పెన్నకలవనిదే వారు సాధారణంగా టీ తాగనే తాగరు. తేనీటితో బాటు వారు తీసుకునే మరొక ప్రధానాహారం ఉంది. బార్లీ గింజలను వేయించి దానిని తయారు చేస్తారు. ఆ ఆహారం పేరు "పంబా".

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-10 స్వాగతము, 6-55 ప్రసార విశేషాలు, 7-00 (తె-వా) 7-15 గానసుధ (రి) 7-30 మద్రాస్ ఎ వరె 8 00 ఆం-వా, 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 00 గీతమంజరి (రి) 1-30 వాద్యసంగీతం (రి) 1-40 హిందీ, 1-50 తె-వా, 2-00 వీణ : సులయ విద్వాంసుడు 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2 40 వీణ : సులయ విద్వాంసుడు 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 3-20 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 మండనుశీల 5-45 సంగీత శిక్షణ 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మంగళంపల్లి బాలమురళీకృష్ణ 8-30 జాతీయ సంగీత కార్యక్రమం 8-50 విరామ సంగీతం (రి) 9-00 ఆం-వా 9-15 "రబ్ మోహనరంగా" నాటిక 9-30 బుద్ధగోష్ఠి రూపకం 9-50 వాద్య సంగీతము (రి) 10-00 ప్రసార సమాప్తి-

శ్రీ గోపాలరెడ్డికి ఆర్థికశాఖ

శ్రీ కళాకు ప్లానింగ్ డెవలప్ మెంట్ శాఖలు

హైదరాబాదు, నవంబర్ 28

ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలిలో తదమూడవ సభ్యునిగా చేరబోయే గోపాలరెడ్డిగారికి ఆర్థికశాఖ ఇవ్వబడగలదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

వీరికి ఆర్థికశాఖ ఇవ్వబడిన ప్రస్తుత ఆర్థికమంత్రి అయిన శ్రీ కళాగారికి ప్లానింగ్ డెవలప్ మెంట్ శాఖలు ఇవ్వబడగలవు.

తెలంగాణానుండి గూడా మంత్రి వర్గంలోకి మరొకరు తీసుకొనబడగలరని అయితే ఎవరిని తీసుకొనాలనే విషయం ఒక వారంలోగా తేలగలదని తలచబడుచున్నది.

రామన్నపేట తాలూకాలో కలరా వ్యాధి

34 గురి మృతి

రామన్నపేట, నవం 28

రామన్నపేట తాలూకాలో పలుచోట్ల కలరా వ్యాపించి ప్రజలను భీతావహం చేయుచున్నది. మొదలు నాగారం అనుగ్రామంలో ప్రారంభమయ్యి ఈ వ్యాధివల్ల అక్కడ ఐదుగురు చనిపోయినారు.

తిరిగి ఇదేవ్యాధి నీరుసెము మరియు ఆరూరుగ్రామములోవ్యాపిలి చింది. నీరుసెములలో అయిదుగురు చనిపోయినారు. ఇక్కడ వ్యాధి కొద్దిగా నెమ్మదించినది. ఆరూరులో మాత్రముయిప్పటికి యింకనైరలుగురు చనిపోయినారు. మరియు కనీసము నలుభైమంది వ్యాధితో బాధపడుచున్నారు. యిక్కడకలరా నిదానము అభివృద్ధిలోనే వున్నది. ఆరోగ్య శాఖవారు టీకాలు తీసుకున్నారు. శాఖులలో మందుపెయుచున్నారు. ప్రభుత్వము తక్షణమే యిట్టి దేశమునకు రెయ్యవ సిబ్బందిని పంపి ప్రజలను వ్యాధినుండి కాపాడగలరని కాలూరా కాంగ్రెస్ కోరుచున్నది.

నగరంలో రౌడీల పెరుగుదల

పోలీసు బందోబస్తు హెచ్చింపు ఆవశ్యకత

హైదరాబాద్, నవం 28

టాంక్ బండ్ లాంటి ప్రజా స్థలాలలో దుండగులు అవినీతికర ప్రవర్తనకు దిగుతున్నందు వల్ల తగు పోలీసు బందోబస్తు చేయవలసి వస్తున్నదని తెలుస్తున్నది. ఈ మధ్య నగరంలో రౌడీల దర్యాలు హెచ్చుతున్నాయట-

కొన్నిరోజుల క్రితం ఉదయపు వేళ బాహ్యాకాశ ఒక అమ్మాయి టాంక్ బండ్ పైపురాగా కొందరు దుండగులు బలాత్కరించి కారులో వేసుకొని ఎక్కడికో తీసుకొనిపోయినారట. ఈ వ్యవహారం కాలిక అయిపుల ఆధారపే వస్తున్న ఒక ఉద్యోగి చూడటం కటస్థించినా ఆతను ఇంటరిగాడ పడంవల్ల సకాలంలో ఎట్టి సహాయం చేయలేక పోయినాడని కారు నెంబరు ఇతర వివరాలు పోలీసులకు ఇవ్వబడినవని సూచించబడుతున్నది.

చేతివృత్తుల అభివృద్ధి

ఎనిమిది శిక్షణ కేంద్రాలు

న్యూఢిల్లీ, నవంబర్ 27

కేంద్ర ఉత్పత్తి శాఖకు చెందిన అఖిలభారత చేతివృత్తుల సంస్థ 1954 నవంబరునుంచి 1955 నవంబరువరకూ మొత్తం ఎనిమిది శిక్షణ కేంద్రాలను నెలకొల్పిందని ఆ సంస్థ వార్షిక నివేదికను బట్టి తెలుస్తోంది. వాటిలో ఒకటి ఆంధ్రరాష్ట్రంలో కొండపల్లివద్ద నెలకొల్పబడింది. ఆటవస్తువులు తయారు చేయడంలో ఆ కేంద్రం శిక్షణ ఇస్తుంది.

హైదరాబాదుకు ఈ బిష్టు అతిథులు రాక

హైదరాబాద్, నవం 28

శ్రీయుతులు ఎం. ఎ. ఎల్ నయ్, హెచ్. ఎల్. నమనోదీ, ఎం. ఆర్. నూషెమ్ గారలు హైదరాబాదుకు 1956 డిసెంబరు 3 వ తేదీన పెంగుడూరు నుంచి సాయంత్రం రైల్లో వస్తారు. వారు 7 వ తేదీన విశాఖపట్నం వెళ్ళగలరు.

రాజకీయ పక్షాలకు ఎన్నికలగుర్తులు

ఎన్నికల కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవం 28

రాష్ట్ర పునర్విభజన శాసనం మేరకు భారత దేశంలో యిటీవల క్రొత్త రాష్ట్రాలు ఏర్పడినకారణంగా వివిధ రాజకీయ పక్షాలకు అఖిల భారత ప్రతిపత్తి, రాష్ట్రప్రతిపత్తుల పరంగా ఎన్నికల చిహ్నాలను నిర్ణయించడానికి ఎన్నికల కమిషన్ తన సమన్వయంతను పరిశీలించవలసి వచ్చినదని ఎన్నికల కమిషన్ ఒక పత్రికా ప్రకటన చేసింది.

భారత జాతీయ కాంగ్రెసు, ప్రజాసోషలిస్టుపార్టీ, భారతకమ్యూనిస్టుపార్టీ, భారతీయ జనసంఘం- ఈ నాలుగు జాతీయపక్షాలుయికముందు కూడా పరిగణించబడి, ఆ పార్టీలకు యిప్పుడున్న చిహ్నాలే యిక ముందు కూడా వుండగలవు.

రాష్ట్రాలలోని పార్టీలవిషయంలో పూర్వపు రాష్ట్రంలో (పునర్విభజనకి పూర్వం) ని అన్నిపార్టీలువీలైనంత వరకూ క్రొత్త రాష్ట్రంలో అంటే ఆ పార్టీ వున్న ప్రాంతం చేరిన క్రొత్త రాష్ట్రంలో, క్రొత్త రాష్ట్రంలో చేరిన ప్రాంతం అతి తక్కువగావున్న సందర్భాలలో తప్ప, పరిగణించబడాలని ఎన్నికల కమిషన్ భావిస్తున్నది- ఒక పక్షాన్ని గుర్తించడానికి రాష్ట్ర ఎన్నికలలో అంటే శాసనసభ ఎన్నికలకుపోటీచేసగల్గిన మైనపోట్లు మొత్తంలో నూటికి మూడు వంతులు ఉండాలనే నిబంధనను ఎన్నికల కమిషన్ యీ సందర్భంలో పాటిస్తున్నది- ఈసారి జనరలు ఎన్నికలు జరిగిన తర్వాత పరిస్థితిని ఎన్నికల కమిషన్ తిరిగి సమీక్షిస్తుంది.

ఆంధ్రలోఅఖిలభారతపెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్, పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ, పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్ ప్రస్తుతానికి గుర్తింపబడినవి. ప్రజాపార్టీని గుర్తించే విషయమై ఎన్నికల కమిషన్ దాని హక్కుల పరిశీలిస్తున్నది.

కులులోయఅభివృద్ధి

కృషి

న్యూఢిల్లీ, నవం 28

హిమాచల ప్రదేశ్ లోని కులూలోయను అభివృద్ధి చేయడానికి 47 లక్షల 35 వేల రూపాయల వ్యయముతో కూడిన 9 పథకాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినవని, ప్లానింగు ఉపమంత్రి శ్రీ యస్. యస్. మిశ్ర నిన్న లోక్ సభలో ప్రకటించారు.

ఆంధ్రలో కందిపంట

హైదరాబాద్, నవం 28

1956 57 సంవత్సరానికివిడుదలైన కందిపంట మొదటి అంచనాను బట్టి ఆంధ్రలో ది. 25 8 56 వరకు కందిపంట విస్తీర్ణం యి. 135,000 లు. ఇదే కాలంలో గత సంవత్సరం 132 000 యకరాలు, గతర్ సంవత్సరాలలో ఇదే కాలంలో సగటు విస్తీర్ణం యి. 132900 యి పండించబడింది. ఈయేటి అంచనా పైన వివరించిన సంఖ్యలతోపోలిస్తే, నూటికి 2 3, 1.6 వంతులు ఎక్కువగావుంది. తగు ణంలో వాతావరణ పరిస్థితుల అనుకూల్యమే విస్తీర్ణం పెరుగుదలకు ప్రధాన కారణము.

కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలు మినా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో విస్తీర్ణం యీయేడు పెరిగింది. విశాఖ, కృష్ణా జిల్లాల విస్తీర్ణం నిరుటిలాగానే వుంది. విశాఖ, గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలలో యీపంట ప్రధానమైనది. ఈ నాలుగు జిలాలలోకలిసి రాష్ట్రంలోని మొత్తం పంటలో నూటికి 74 వంతులు పండుతుంది.

గ్రేటర్ బాంబే పబ్లిక్ ప్రాసిక్యూటర్

బొంబాయి, నవంబర్ 28

బొంబాయి ఆంధ్రప్రముఖులును, బొంబాయి ఉన్నత న్యాయాలయమున ఓరిజినల్ సైడు ముఖ్యప్రసిద్ధన్యాయవాదులును అయిన శ్రీయూత్ నల్లాచక్రవర్తి వరసింహాచార్యగారిని గ్రేటరు బాంబే పబ్లిక్ ప్రాసిక్యూటరుగ బొంబాయి ప్రభుత్వము నియమించినట్లు, ఈ వారము బాంబే గవర్నమెంటు గెజెటు ప్రకటించినది.

కలకత్తాలో చౌ. ఎన్. లైకు ఘన స్వాగతం

డమ్ డమ్ విమానాశ్రయంలో గవర్నర్ ప్రభృతులచే

కలకత్తా, నవంబర్ 28

చైనాప్రధాని చౌ-ఎన్-లై నేటి మధ్యాహ్నం తన్నెండు గంటలకు ఇక్కడికి వచ్చారు. పన్నెండు రోజుల పాటు భారత దేశములో పర్యటించ గలరు-

చైనా ప్రధాని డమ్ డమ్ విమానాశ్రయం వద్ద గవర్నర్ మిస్ పద్మజా నాయుడు ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి రాయ్ కలకత్తా మేయర్ సతీశ్ ఘోష్ పశ్చిమ బెంగాలు ప్రభుత్వ ఉన్నతాధికారులు స్వాగతం యిచ్చారు- హాంగోయ్ నుండి ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషన్ సైక్లామాస్టర్ లో ఇక్కడికి వచ్చారు.

భారత దేశములోని చైనా రాయబారి పాన్ జిలి పశ్చిమ బెంగాల్ గవర్నర్ను ముఖ్యమంత్రిని తదితరులను చౌ- ఎన్ లైకు పరిచయం చేశారు.

ఇక్కడ మధ్యాహ్నభోజనాన్ని ముగించి ఢిల్లీకి బయలుదేరారు.

అభ్యుదయోత్సవాలకు ఆర్థిక మాంద్యము

హైదరాబాదు, నవం 28

ఆంధ్ర అభ్యుదయ ఉత్సవాలకు చేయవలసిన సన్నాహములన్నీ శీఘ్రగతిని సంసిద్ధములగు తున్నవని తదుపన్నత కోశాధికారి శ్రీ రఘురామారావు తెలియజేశారు.

ప్రభుత్వం, మంత్రివర్గ సభ్యులు ఉత్సాహంతో యథాశక్తి విరాళాలు ఇచ్చారు. కాని ప్రజానీకం నుండి ఆర్థికంగా అందవలసిన సహకారం దండిగేరడం లేదని శ్రీరావు వ్యక్తపరచారు-

పెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్
టెలిఫోన్ నం. 4890.
హైదరాబాదు, నవం 28

బంగారం	104-4-0
ఆభరణపు	104-12-0
నవరసు	69- 8-0
పెండి 100 తు॥	173-0-0
దిల్లర	1-12-0

కావలెను

నాగార్జునసాగర్ పని సందర్భమున, ఈ క్రింద చూపబడిన ఖాళీలు గలవు. క్రింద ఇవ్వబడిన షరతులు పూర్తిచేయు అభ్యర్థులనుండి దరఖాస్తులుకోరబడుచున్నవి

1. సాంస్కృతిక కార్యక్రమములకు:- హరికథ చెప్పుటకు ఒకపదవి హరికథ, పురాణ ప్రవచనము, కీర్తనలు, భజనలు మున్నగు కార్యక్రమములు నెరవేర్చగల అభ్యర్థియయి తెలుగు భాషలో ప్రావీణ్యము కలిగి యుండవలెను. వేతనము నెలకు రు. 100/- లు.
2. 3 గురువ్యక్తులు బుర్రకథ చెప్పుటకు:- తెలుగు భాషలో బుర్రకథ చెప్పు అనుభవముకలిగి తబల హార్మనిల జట్టుతో కూడి యుండవలెను. జట్టు నాయకుడికి నెలకు రు. 75/- ఇద్దరి అసిస్టెంట్లకు నెలకు ఒక్కొక్కరికి రు. 60/- లు.
3. తెలుగుభాషలో మంచి అనుభవము గలిగిన మహిళా సంక్షేమ కార్యకర్త:- సాంఘిక సేవ మరియు సాంఘిక సంక్షేమ కార్యములలో అనుభవము పొంది యుండవలెను. వేతనము నెలకు రు. 75/- లు.
4. సంచాలక్:- గ్రాడ్యుయేట్ అయి యుండవలెను. లేక 10 సం॥ మూల ప్రజాసేవలో అనుభవము గడించి యుండవలెను. వేతనము నెలకు రు. 125/- లు.

(బి) అసిస్టెంట్ సంచాలక్:- ప్రజాసేవలో కనీసము 5 సం॥ల అనుభవము యుండవలెను. వేతనము నెలకు రు. 75/- లు.

(సి) 12 మంది ప్రచారకులు:- వారు తెలుగు మరియు ఇంగ్లీషు లేక హిందీ భాషలలో పనిచేయగలిగి మరియు గ్రామ పురోభివృద్ధి కార్యక్రమములో కొంత అనుభవముగలిగి యుండవలెను. వేతనము నెలకు రు 50/-

దరఖాస్తులు 1956 డిశంబరు 5 వ తేదికి మా కార్యాలయమునకు చేరవలెను.

ఆఫీసు సెక్రెటరి
భారత్ సేవకసమాజ్
ఎమ్. ఎల్. ఎ. క్వార్టర్స్, హైదరాబాద్-(ద)

నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు.
ఆంధ్ర టాకీస్ సమర్పించు
'మోహిని భస్మాసుర'
(తెలుగు)
తా॥ పుష్పవల్లి- ఎ. వి. సుబ్బారావు- రేలంగి.
అశోక్ — హైదరాబాద్
తదుపరి మార్పు: "కాళహస్తి మహాత్మం" పొదుపుగా మిరుపులు పెంచుతున్న
(Trupix)

2వ మహత్తర వారము
నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారి
"జయసింహ"
(తెలుగు)
అంజలి, ఎన్.టి. రామారావు, రేలంగి, వహీదా రెహమాన్.
రాజేశ్వర్ సికింద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి
గ్యాన్ ముఖర్జీవారి
"షత్రంజ్"
(వయోజనులకు మాత్రమే)
తారాగణం:- అశోక్ కుమార్, మీనాకుమారి, మిశ్రా, జగదీష్ సేఠి, యాకూబ్, విజయలక్ష్మి, రాజేంద్ర.
ప్యాలెస్ కమల్
హైదరాబాద్. హైదరాబాద్.
ప్యారడైజ్ సికింద్రాబాదు.
(Cima) సికింద్రాబాదు పిక్చర్ నర్యూట్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
సూపర్ ఫిలిమ్స్ వారి
'షీరిన్ ఫర్హాద్'
గేవాకలర్ నృత్యములు గల చిత్రము
తా॥ మధుబాల, ప్రదీప్ కుమార్, పి. కైలాస్, అమిత.
నిర్మాత, దర్శకుడు:- అస్పిఇరాని.
సంగీతము:- ఎస్. మోహిందర్.
ఒకే పర్యాయము:
దిల్ షాద్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.
ఆటల సమయములు: 6-30 9-30 Kom
డామినియన్ ఫిలిమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ మెనర్స్ రమేష్ మెహతా & కం.,
సికింద్రాబాద్ వారిద్వారా విడుదల.
(Cima)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
ప్రధాన కార్యాలయము: హైదరాబాద్-(ద)
సేఫ్ డిపాజిట్ లాకర్లు
మీ విలువగల వస్తువులకు అత్యున్నతమైన భద్రత మరియు మీకు సదుపాయములు గల ప్రదేశములలో వ్యవహరించుటకు అవకాశములు ఇవ్వబడును.
వివరములకు దయచేసి అడగండి
బల్వంత్ సింగ్
మ్యానేజింగ్ డైరెక్టర్



గ్రామ వార్తలు

ప్రజాజీవిత పునర్నిర్మాణ మహాసభ

చందంపేట, నవం 28

శుక్రవారం 30-11-1956న చందంపేటలో ప్రజాజీవిత పునర్ నిర్మాణ సభ జరుగ గలదు.

తెలుగు జాతీయ నాయకులు, పార్లమెంటు సభ్యులయిన శ్రీ రావి నారాయణ రెడ్డిగారు ఈ సభలో ప్రసంగిస్తారు. సభకు శ్రీ పల్లా ఎల్లారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. ఇందు శ్రీ కాంచనపల్లి వెంకట రామారావు ఎం-ఎల్-ఏ- శ్రీ బి. ధర్మభిక్షం ఎం-ఎల్-ఏ- శ్రీ మోటూరి నరసింహయ్య- శ్రీ పల్లా పర్వత రెడ్డి- శ్రీ పుర్షిశి నారాయణ రావు- శ్రీ పగిడిపర్తి మల్లయ్య మున్నగువారు ప్రసంగింపగలరు.

పనపర్తిలో సాహిత్య సభ

పనపర్తి, నవం 27

పనపర్తి సంస్థానాధిపతి శ్రీ అష్టభాషా బహిరీ గోపాలరావు పరిపాలనా కాలంనుండి యిటీవలి దాకా ప్రతియేటా స్థానికంగా జరుగుచుండిన కవి పండిత సమ్మేళనాల సంప్రదాయానికి అనుగుణంగా యీ యేడు గూడా స్థానిక తహశీల్దారు శ్రీ కె. నరసింహారావుగారు, రాజనగరం శ్రీ రామకృష్ణస్వామి వారి బ్రహ్మోత్సవ సందర్భంగా 25వ తేదీ సాయంత్రం హైస్కూల్ ఆవరణంలో ఒక కవి సమ్మేళనాన్ని యేర్పాటు చేసిరి. దీనికి సమాచార పౌరసంబంధములశాఖ అసిస్టెంటు డైరెక్టరు శిరోమణి శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారు అధ్యక్షత వహించిరి.

సమావేశాన్ని ప్రారంభించుచూ ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు, ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు నన్నయ మొదలుకొని నేటి దాకా అభివృద్ధినందుతూ వచ్చిన తెలుగు సారస్వతాన్ని సమీక్షించిరి.

అధ్యక్షులు శ్రీ లక్ష్మణశాస్త్రిగారు కావ్యాత్మ కావ్యము, రసాదులు మున్నగు కావ్యసామగ్రిని గూర్చి ఉపన్యసించిరి. తర్వాత జరిగిన కవి సమ్మేళనంలో శ్రీయుతులు కేశవం పంతుల నరసింహశాస్త్రి, ఉరుపుటూరి రాఘవాచార్యులు, పల్లా దుర్గయ్య, నేటూరి ఆనందమూర్తి, సి. నారాయణరెడ్డి గారలు పాల్గొన్నారు. అంతములో అధ్యక్షులు గూడా తమ కావ్యపఠనము గావించిరి. నిర్వాహకులు కవులకు పండిగ్లానులను బహుకరించి సన్మానించిరి. శ్రీ లక్ష్మణరావుగారి వందన సమర్పణతో సమావేశము ముగిసెను.

ఇబ్రాహీం పట్టణం తాలూకా ఆయుర్వేద వైద్యులసమావేశం

ఇబ్రాహీంపట్టణం, నవం 28

తేది 30 నవంబర 1956 శుక్రవారము ఉదయం 11-30 గంటలకు ఇబ్రాహీంపట్టణంలో ఆయుర్వేద వైద్యుల సమావేశము ఏర్పాటు చేయబడినది-

ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు శ్రీ యం తపేదాల తిరుమల వెంకట రామానుజస్వామి గారు, తదితర ప్రముఖులు విచ్చేసి ఆయుర్వేద వైద్యులకు సంబంధించిన విషయములనురించి సందేశములిత్తురు. తాలూకా ఆయుర్వేద వైద్యులందరికి ఆహ్వానములు పంపబడినవి.

ఉద్యోగ వార్తలు

హైదరాబాదు, నవంబర్ 28

రెవిన్యూశాఖ: నెల్లూరుజిల్లా తహశీల్దారు శ్రీ యం. వి. సుబ్బారావు తాత్కాలికంగా డిప్యూటీ కలెక్టరుగా ప్రొమోటు చేయబడి శ్రీకాకుళం జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమింప బడినారు. వీరి ప్రధాన కార్యాలయం చీపురుపల్లిలో ఉంటుంది.

చిత్తూరుజిల్లా తహశీల్దారు శ్రీ యస్. దొరస్వామిరెడ్డి తాత్కాలికంగా డిప్యూటీ కలెక్టరుగా ప్రొమోటు చేయబడి నెల్లూరుజిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమింపబడినారు. వీరి ప్రధాన కార్యాలయం గూడూరులో ఉంటుంది.

ఈ ఉద్యోగులు తమ తమ అధికారావరణ ప్రాంతాల్లో భూనిబంధముల దొంగ రవాణా జరుగకుండా తగు చర్యలు గైకొంటారు.

శ్రీ వి. కన్నయ్య సెలవు 1956 నవంబరు 24న అంతమయిన తర్వాత ఆయన తిరిగి ఖమ్మం పార్టీ నం. 6 కు అసిస్టెంటు సెటిల్మెంటు కమీషనరుగా నియమింప బడినారు.

ఒంగోలు అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసరు శ్రీ యస్. రాఘవకు ఆయనవిడుదల చేయబడు తేదీనుంచి 90 రోజులప్రివిలేజి సెలవు మంజూరైంది.

హైదరాబాదు ప్రభుత్వ జాగీర్దార్ల ఋణపరిష్కారసంఘ అధ్యక్షులు శ్రీ హమీదుద్దీన్ బహామూదు, హెచ్. సి. యస్ గారు 1953 నవంబరు 1 వ తేదీనుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాగీర్దార్ల ఋణపరిష్కార సంఘ అధ్యక్షులుగా నియమింప బడినారు.

హైదరాబాదు ప్రభుత్వ జాగీర్దార్ల ఋణపరిష్కార సంఘ రిజిస్ట్రారు శ్రీ పి. సర్వేశ్వరరావు, బి.ఎస్; బి. యల్. 1956 నవంబరు 1 నుంచి ఆంధ్రప్రదేశ్ జాగీర్దార్ల ఋణపరిష్కార సంఘ రిజిస్ట్రారుగా నియమింప బడినారు.

మెడికల్ సర్వీసెస్ డైరెక్టరుకు పర్సనల్ అసిస్టెంటుగా వున్న శ్రీ డి. యస్. మండశాక సెలవుపైన వెడుతున్న శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు స్థానికర్మాలుక లెక్చరరుగా అడిషనల్ పర్సనల్ అసిస్టెంటుగా నియమించబడినారు.

సహకార శాఖ: ఆంధ్ర రాష్ట్ర కొండజాతుల సహకార ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషను సహకార సంఘాలశాఖ స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రారు పదవి 1956 నవంబరు 30వ తేదీన రద్దు చేయబడిన తర్వాత డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ జి. రాజారావు నూత్నంగా ఏర్పాటు చేయబడిన పార్వతీపురం పర్కిల్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా పదవిలో చేరగలరు.

హెచ్చరింపులు: అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. డి. భూపాల్ 1956 నవంబరు 1 వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్, పోలీసు కేడరు అధికారి పర్సనల్ అసిస్టెంటుగా నియమింప బడినారు.

శ్రీ వి. లక్ష్మీనారాయణ కడప జిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియమింప బడినారు.

శ్రీ కె. పాలకొండ రాయుడు కడప జిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియమింప బడినారు.

వ్యవసాయశాఖ: అప్పర్ సబార్డినేటు శ్రీ ఎ. వి. పార్థసారథి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ సర్వీసు 7వ వర్గంలో వ్యవసాయక పరిశోధన కేంద్రపు సూపరింటెండెంటుగా తాత్కాలికంగా నియమింప బడినారు. వారు పదవిలో ప్రవేశించే తేదీనుంచి ఈ నియామకం అమల్లోకి రాగలదు.

గ్రామాభివృద్ధికి పూనిక

కాట్రపల్లి, నవం 28

గ్రామ ప్రజలు ఇటీవల సమావేశమై గ్రామాభివృద్ధి అనగా పాఠశాల కాంపౌండు నిర్మాణం అంగడిలో మంచినీరు త్రాగివ్వుట డాక్టరు గ్లాని నిర్మాణము మొదలగునవి చేయుటకు నిశ్చయించుకొనినారు. ఈ సందర్భంలో కె- శంకరయ్యను అధ్యక్షునిగాను, టి- శ్రీనివాసయ్య కార్యదర్శిగాను, కె- ఇంద్రారెడ్డి కోశాధికారిగాను ఒక కమిటీ ఎన్నుకోబడినది.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ వి-బి- రాజు (శిల్ప, వాసు) ఆర్కిటెక్చరల్ సొసైటీవారి రాయకారవర్గమును నవంబర్ 23 నాడు కలిసినప్పుడు క్రొత్తగా రూపొందిన ఈ సంఘమునకు అధ్యక్షుడుగా నుండ నంగీకరించిరి.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రతి పంట

హాన్సీ పరిశోధన కేంద్ర ఫలితాలు

హైదరాబాద్, నవం 28

హాన్సీలోని ప్రతిపరిశోధన కేంద్రంలో. యకరం 1కి జాలుగురూపాయలు ఖర్చుతో మొక్కల హార్మోన్లను చల్లటంద్వారా, 216 యఫ్-జాతి ప్రతి మంటలో యకరానికి 116 పౌనుల ఉత్పత్తి అదనంగా సాధించబడింది.

మామూలు పరిస్థితులలో బాగా ఎదిగిన ప్రతి కాయలు, మొగ్గలురాలి పడిపోకూ వుండటం జరుగుతుంది- ఈ రాల్పును తగ్గించగలిగితే యెక్కువపంట సాధించటానికి అవకాశం కలుగుతుంది- దీని నిమిత్తం మొక్కల హార్మోన్లను చల్లటంవల్ల నత్ఫలితాలు కలుగుతున్నవి- నెప్తలీన్, నెఫ్థాక్సీ ద్రావకాలతో చేసిన ప్రయోగాలవల్ల అనేకరకాల ఆపిల్, రాయములగ మంటల్లో యీ రాల్పు చాలావరకు తగ్గింది- ప్రతి మంటలో రాల్పు తగ్గించుటలోనూ, తద్వారా పంటను ఎక్కువ చేయుటలోనూ హార్మోన్ల చల్లకం యొక్క ఫలితాలను పరిశీలించే నిమిత్తం భారత కేంద్ర ప్రతి సంఘవారి ఆర్థికసహాయంతో హాన్సీలో ఒక ప్రాథమిక పరిశోధక పథకం అమలు పరచబడింది.

హార్మోన్లలోని ఆఫా - నెప్తలీన్ ద్రావక పదార్థం, 216 యఫ్-జాతి ప్రతి మొక్కలపై చల్లినపుడు నత్ఫలితాలు కలుగుతున్నాయని యీ పరిశోధనవల్ల స్పష్టమైంది- హార్మోన్లను జూలై, ఆగస్టు నెలలలో చల్లాలి- హార్మోన్లను నీటిలో 10 : పదిలక్షల నిష్పత్తిలో కలపాలి- అంతకంటే ఎక్కువపాళ్ళు హార్మోన్లను కలిపితేనూ, లేక రెండుసార్లు చల్లితేనూ, దిగుబడి తగ్గిపోయేసూచనలు కనిపిస్తున్నాయి- దివరసారి ప్రతి కోతలో ప్రతి కాయల సంఖ్య పెరిగినట్లు కనపించింది- కాగా క్రొత్త మొగ్గలమీద, ఆలస్యంగాపుట్టిన మొగ్గలమీద, దీని ప్రభావం బాగా పడుతున్నదని స్పష్టపడుతున్నది- తరువాతి దశలో ముందుగా హార్మోన్లు చల్లే రెండవ ఫలితాలు యింకా సంతృప్తికరంగా వుండవచ్చు- రెండేండ్ల కాలంలో సగటున ఫలితాలనుబట్టి, యకరానికి 116 పౌనుల ప్రతి పంట అధికంగావుండింది-యకరం 1కి వాడిన హార్మోన్ల ఖరీదు నాలుగు రూపాయలు మాత్రమే.

చెరకు ధర

హైదరాబాదు, నవం 28

గెజెట్‌లో ప్రకటింపబడిన కొన్ని నిబంధనలకు లోబడి ఫ్యాక్టరీ వద్దకు తెచ్చిన చెరుకుకు టనుకు 1కి రు- 1-7-0 లు, రైల్వే కేంద్రాలవద్ద దెలివరీ యివ్వబడిన సందర్భాలలో టనుకు 1కి రు. 1-50 లు, కనీస ధరలను 1956-57 సీజనులో బాహ్యాంతర పద్ధతిలో పంచదార తయారు చేస్తున్న యజమానులు లేక వారి వికంట్లు చెల్లించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

కొత్త వారికి నగర పర్యటనలో సాయం

కీలక స్థలాల్లో ప్రత్యేక పోలీసు దళం ఏర్పాటు

హైదరాబాద్, నవం 28

నగరానికి కొత్తగా వచ్చినవారికి, లేదా వచ్చి పోయే యాత్రికులకు నగరంలో వివిధ భాగాలను తెలుసుకొని పర్యటించడంలో సహాయ పడే నిమిత్తం ఒక ప్రత్యేక పోలీసు దళాన్ని నగరపోలీసుశాఖ ఏర్పాటు చేయ దలుస్తున్నది.

రైల్వే స్టేషన్లు, బస్సు స్టాండులు, ఆబిడ్ రోడ్ వంటి ప్రఖ్యాత నగర కేంద్రాల్లో యీ దళానికి చెందిన ఒక అధికారి వారు. సబ్ఇన్‌స్పెక్టర్ గాని హెడ్ కానిస్టేబుల్ స్థాయి వ్యక్తిగాని యిందుకు నియమింప బడుతారు.

ఉచిత బహుమానం!



నం. 601 తలనూనె ఉపయోగించు వారిజుట్టు విరివిగా పొడుగుగా అందముగా తుమ్మెదపలె యుండును.

ఒక్క సీసా రు. 2-8-0; 3 సీసాలు రు. 6-8-0 ఒక్క బాటిలు కొంటే 15 నం॥ గార్యంటీ. రిష్టువాచి, ఒక కొత్త బంగారు వుంగరం బహుమానం, 3 సీసాలు ఒక్కసారి కొంటే నాల్గు రిష్టువాచీలు, వుంగరాలు బహుమానం. ఇందులో ఏది నచ్చకున్నా ధర వాపస్.

Sanyasi Pharmacy,
(GPH) Paridabad
(City)

కాతాదార్లు తమ అడ్రెస్ ఇంగ్లీషులో వ్రాయాలి.

ది హైద్రాబాద్ కోఆపరేటివ్ ఎక్స్ బ్యాంక్ లిమిటెడ్

(1) హైద్రాబాద్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములు, మరియు

(2) హైద్రాబాద్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములుమినహా ఇతర రిజిస్టర్డు సహకార సంఘముల యొక్క,

అసాధారణ సమావేశములు 1956 నవంబరు 27 వ తేది మంగళవారము నాకు కోరంకు కావలసిన సభ్యులు హాజరు కానందున జరుపబడలేదు. ఈ సమావేశములు, 1956 డిశంబరు 11 వ తేది మంగళవారము సాయంత్రము 5-0 గంటలకు హైద్రాబాద్ కోఆపరేటివ్ ఎక్స్ బ్యాంక్ లిమిటెడ్ (తూప్‌బజార్, హైద్రాబాద్) ఆవరణమునందు జరుపబడుటకువాయిదా వేయబడినవి. ఒక్కొక్క సమావేశములోని సభ్యులనుండి హైద్రాబాద్ కోఆపరేటివ్ ఎక్స్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డుకు ఒక డైరెక్టరును ఎన్నుకొనవలసి యుండును.

ఎల్. ఎస్. నారాయణరావు

హైద్రాబాద్. మేనేజింగ్ డైరెక్టర్.

తేది. 27-11-56.

రేపు సంయుక్త వారము

ఫిలిమ్‌స్తాన్ వారి

'దుర్గేశ నందిని'

(గేవాకలర్‌లో)

తా॥ బి నారాయ, ప్రదీప్‌కుమార్, నళినీజయవంత్.

అశోక్ మనోహర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్

Trupix

15 వ సంయుక్త వారము

ఎ.వి.ఎమ్. "చోరీ - చోరీ"

వారి

ప్రభాత్ హైద్రాబాద్.

(Trupix) కర్ణాటక ఫిల్మ్స్ రిలీజ్.

18 వ మహత్తర వారము

కారిపల్లి నాస నేగల్ 'మ్యాథిల్లి'

వారి

తా॥ వైజయంతిమాల- కిషోర్‌కపూర్-

లిబర్టి రాయల్

హైద్రాబాద్. హైద్రాబాద్.

Trupix శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

10 వ మహత్తర వారము

మహీ ప్రొడక్షన్స్ "శ్రీగౌరీమహాత్మ్యం"

(తెలుగు)

(మంగళగౌరీ వ్రతకథ)

తా॥ శ్రీరంజని, సూర్యకాంతం, రేలంగి, ఎన్. టి. రామారావు, సి. ఎస్. ఆర్. ముక్కామల.

సాగర్ ప్యారమౌంటు రాజరాజేశ్వరి

హైద్రాబాదు. సికింద్రాబాదు. వరంగల్.

గమనిక: 1956 డిశంబరు 3 తేదీ సోమవారమునాడు మధ్యాహ్నము 12-0 గం॥ సాగర్ టాకీస్‌లో జరుపబడు గౌరీవ్రతపూజలో మహిళలంతా పాల్గొనవలెనని కోరు చున్నాము.

మరియు అదేరోజు మధ్యాహ్నము 12-30 గం॥ లకు స్త్రీలకు ప్రత్యేక మ్యాటినీ గలదు.

మ్యాటినీ రేట్లు రు. 0-6-0, 0-9-0, 0-15-0

(Trupix) విజయా రిలీజ్.

రేపు సా॥ 3-30 గం॥ కు విడుదల

శ్రావ్యమైన సంగీతము వినోదములతో నిండిన మహత్తర చిత్రము.

బిమల్‌రాయ్ ప్రొడక్షన్స్ వారి

పరివార్

తా॥ ఉషాకిరణ్, జైరాజ్, అన్వర్ హుస్సేన్.

దర్శకత్వము: అసిత్ సేన్.

ఒకే పరాయము:-

లిబర్టి హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.

రషీద్ మెహతా అండ్ కో.,

Cima

6-12-56 న బ్రహ్మాండమైన విడుదల.

పూర్ణా పిక్చర్స్ వారు వెండితెరకు సమర్పించు మరియొక మహోజ్వల కానుక.

సాహిణీ ఆర్టు ప్రొడక్షన్స్ వారి

పెంకి పెళ్ళాం

తారాగణం:

యన్. టి. రామారావు, రేలంగి, శ్రీరంజని, రాజసులోచన, అమరీనాథ్, జోగారావు, రమణారెడ్డి, సూర్యకాంతం.

డైరెక్షన్: కె. కామేశ్వరరావు బి. ఎ.

రాజేశ్వర్ కమల్ & రహత్ చౌదరి

సికింద్రాబాద్. హైద్రాబాద్. వరంగల్.

పూర్ణా రిలీజ్!

రేపే గొప్ప విడుదల

నవ్వించి కడుపుబ్బ నవ్వు పుట్టించు వినోద చిత్రము

మహబూబ్ ప్రొడక్షన్స్

'పైసా-హీ-పైసా'

తా॥ కిషోర్, షకీల, మాలసిన్హా, రాధాకిష్ణన్, జల్ పెల్లాని, శ్యామ్‌కుమార్, అమర్

దర్శకత్వము:- మహర్షి. సంగీతము.- అనిల్ బిశ్వాస్.

ఒకే పర్యాయము:

జమ్‌ఖుద్ కమల్ ప్యారడైజ్

హైద్రాబాద్ హైద్రాబాద్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారము 4 ఆటలు: మ॥ 12-30, 3-30, 6 30, మరియు 9-30 గం॥

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: సా॥ 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Cima) సికింద్రాబాద్ పిక్చర్ సర్క్యూట్ రిలీజ్.

Edited Printed & Published by N. Narothem Reddy M.A. at the Golkonda Publications Ltd. Hyedrabad